TIMES OF VARTHA (16-07-24)_times of varha main (13-2).qxd 7/16/2024 6:24 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

తెలంగాణ | మంగళవారం, 16 - జూలై - 2024 | సంపుటి : 16 | సంచిక : 359 | పేజీలు 08 | వెల : 6/-


## సచివాలయ ముట్టడి ఉద్రిక్తం..

- ఏఐఎసఎఫ్, బీసీ సంఘాల నేతల అరెస్టు
- సెంట్రల్ లైబ్రరీలో నిరుద్యోగుల మెరుపు ధర్నా

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

గ్రూప్ 2,3 పోస్టులను పెంచాలని.. గ్రూప్-2, డీఎస్సీ పరీక్షలు వాయిదా వేయాలని పలు సంఘాలు.. స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని ఏఐఎసఎఫ్ నేతలు చేపట్టిన సచివాలయ ముట్టడి ఉద్రిక్తతకు దారితీసింది. సోమవారం ఉదయం 11.30 గంటల ప్రాంతంలో సచివాలయ ముట్టడికి యత్నించిన ఏఐఎసఎఫ్ విద్యార్థులను పోలీసులు అడ్డుకున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి వెంటనే ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు, స్కాలర్‌షిప్ బకాయిలు విడుదల చేయాలని ఏఐఎసఎఫ్ నేతలు డిమాండ్ చేశారు. సమగ్ర కుల గణన జరిపి బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని, మెగా డీఎస్సీ వేయాలని, గ్రూప్-2, 3 పోస్టులను పెంచాలని డిమాండ్ చేస్తూ బీసీ కులాలు, బీసీ సంఘాల ఐక్య వేదిక, బీసీ జన సభ, విద్యార్థి నిరుద్యోగ సమాఖ్య, హిందూ బీసీ మహాసభ, ఆలిండియా ఓబీసీ జేఏసీ, బీఆర్ఎస్వీ నేతలు నల్లపోచమ్మ దేవాలయం నుంచి మీడియా పాయింట్ మీదుగా సచివాలయం వైపు దూసుకొచ్చారు. దీంతో పోలీసులు వారిని అరెస్టు చేశారు. అడ్డుకున్నారు. సచివాలయ ముట్టడికి మద్దతు పలికిన బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్యను సోమవారం ఉదయమే పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు.

### డీఎస్సీ వాయిదా వేయాలని ధర్నా



చిక్కడపల్లి సిటీ లైబ్రరీ వద్ద నిరుద్యోగులు సాయంత్రం మెరుపు ఆందోళనకు దిగారు. తొలుత అభ్యర్థులంతా లైబ్రరీ నుంచి ఆర్టీసీ క్రాస్ రోడ్స్ మీదుగా శాంతి ర్యాలీ తీసేందుకు యత్నించగా.. పోలీసులు అడ్డుకున్నారు. లైబ్రరీ నుంచి ఎవరూ బయటకు రాకుండా గేటుకు తాళం వేశారు. దీంతో నిరుద్యోగులంతా అక్కడే బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినదించారు. నిరుద్యోగుల ఆందోళన నేపథ్యంలో పెద్దఎత్తున ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ దిగింది. దీంతో నిరుద్యోగులంతా లైబ్రరీ లోపలికి పరుగులు తీశారు. ఓసారి పోలీసులు ముందుకు రావడం.. మరోసారి వెనక్కి వెళ్లడం.. ఇదే క్రమంలో నిరుద్యోగులు వెనక్కి, ముందుకు పరుగులు తీశారు. రెండు గంటలకు పైగా ఆందోళన


మిగతా 8లో..

## కాంగ్రెస్ గూటికి మహిపాల్‌రెడ్డి..

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

కాంగ్రెసలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేల చేరికలు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి.. సోమవారం సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెసలో చేరారు. ఆయనతోపాటు జహీరాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్, పలువురు కార్పొరేటర్లు, నేతల అనుచరులు కాంగ్రెస్ గూటికి చేరుకున్నారు. సీఎం నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దామోదర రాజనర్సింహ, టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు తూర్పు జగ్గారెడ్డి, టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల తదితరులు పాల్గొన్నారు. గూడెం మహిపాల్‌రెడ్డి కుటుంబంపై మైనింగ్ కేసులు నమోదు కావడం, ఆ తర్వాత ఈడీ సోదాలు చేపట్టడం తెలిసిందే.

అది జరిగిన కొన్ని రోజులకే సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటనలో ఉన్నప్పుడు.. మహిపాల్‌రెడ్డి కూడా వెళ్లడంతో కాంగ్రెసలో ఆయన చేరుతారని ప్రచారం జరిగింది. చివరకు ఆదివారం తన అనుచరులతో సంప్రదింపులు జరిపిన మహిపాల్‌రెడ్డి.. కాంగ్రెసలో చేరాలని నిర్ణయం తీసుకున్నారు. సోమవారం తన అనుచరులతో పాటు సీఎం సమక్షంలో కాంగ్రెసలో చేరారు. మరోవైపు.. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ టికెట్ దక్కక పోవడంతో బీఆర్ఎస్‌లో చేరిన గాలి అనిల్‌కుమార్.. ఇటీవల లోక్‌సభ ఎన్నికల్లో జహీరాబాద్ నుంచి బీఆర్ఎస్ తరపున పోటీ చేసి ఓటమి పాలయ్యారు. సోమవారం ఆయన కూడా సీఎం రేవంత్ సమక్షంలో కాంగ్రెస్ గూటికి చేరారు. కాగా, మహిపాల్ రెడ్డి చేరికతో కాంగ్రెసలో చేరిన బీఆర్ఎస్



ఎమ్మెల్యేల సంఖ్య పదికి చేరింది. ఫిరాయింపుల నిరోధక చట్టంలోని వెసులుబాటు ప్రకారం మూడింట రెండు వంతుల మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరితేనే టీఆర్ఎస్ఎల్పీ విలీనమైనట్లుగా పరిగణిస్తారు.

## స్పీకర్‌కు కెటిఆర్ బహిరంగ లేఖ

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



కాంగ్రెస్ ప్ర భుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కావాలనే విపక్ష ఎంఎల్ఎల హక్కులకు భంగం కలిగిస్తోందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఆక్షేపించారు. ప్రొటోకాల్ ఉ ల్లంఘటనలకు సంబంధించి ఆయన సోమవారం స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌కు లేఖ రాశారు. ప్రతి సందర్భంలో ప్రొటోకాల్ ఉ ల్లంఘనలకు పాల్పడుతూ రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరించడం కాంగ్రెస్ ప్రభుత్వానికి అలవాటుగా మారిందని విమర్శించా రు. హక్కుల రక్షణ విషయంలో సభాపతి అధికారాలను వినియోగించి చర్య లు తీసుకోవాలని కోరారు. కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి, మూడో స్థానానికి పరిమితమైన కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డికి అధికార యం త్రాంగం సలాం కొట్టడమేంటని మాజీ మం త్రి హరీశ్‌రావు ఎక్స్ వేదికగా నిలదీశారు.

## రకుల్ సోదరుడి అరెస్ట్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

డ్రగ్స్ కేసులో సినీ హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్ సోదరుడిని సైబరాబాద్,టిజి న్యాబ్ పోలీసులు అరెస్టు చేశారు. ఆయనతోపాటు డ్రగ్స్ సరఫరా చేస్తున్న అనోహా బ్లెసిం గ్, అజీజ్, సత్యవెంకట గౌతం, మహ్మద్ మహబూ బ్ షరీఫ్, వరుణ్ కుమార్‌ను పోలీసులు అరెస్టు చేశారు. నైజీరియాకు చెందిన మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారు. నిందితుల వద్ద నుంచి 199గ్రాముల కొకైన్, రెండు పాస్‌పోర్టులు, రెండు బైక్‌లు, పది మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. డ్రగ్స్ విలువ రూ.35 లక్షలు ఉంటుంది. గచ్చిబౌలిలోని సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో సో మవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాజేంద్రనగర్ డిసిపి శ్రీనివాస్ వివరాలు వెల్లడించారు. నైజీరియన్ దేశానికి చెందిన మహిళ అనోహ బ్లెస్సింగ్ అలియాస్ జోనా అలియాస్ జో హేయిర్ స్టైలిస్ట్‌గా పనిచేస్తోంది.వెస్ట్ ఆఫ్రికాకు చెందిన గుణిబీసా పాస్‌పోర్టుతో ఇండియాకు వచ్చింది. 2019 లో డ్రగ్స్ విక్రయిస్తుండగా ధూల్‌పేటలో ఎక్సైజ్ సి బ్బంది అరెస్టు చేశారు. నైజీరియా దేశానికి చెందిన అజీజ్ నోహీం అడేషోలా నిజాం కాలేజీలో డిగ్రీ చ దువుతు సన్‌సిటీలో ఉంటున్నాడు. ఎపిలోని విశాఖపట్టణానికి చెందిన బెంగళూరు లీడ్ కన్సల్టెన్సీ సీఈవో అల్లం సత్య వెంకట గౌతం బెంగళూరులో ఉంటున్నాడు. 2020లో డ్రగ్స్ విక్రయిస్తుండగా కెపిహెచ్‌బి పోలీసులు అరెస్టు చేశారు. ఎపిలోని ఈస్ట్‌గోదావరి జిల్లా, అమలాపురానికి చెందిన సా నబోయిన వరుణ్ కుమార్ కారు డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. రంగారెడ్డి జిల్లా, రాజేంద్రనగర్, బండ్లగూడకు చెందిన మహ్మద్ మహబూబ్ షరీఫ్ కొరియోగ్రాఫర్‌గా పనిచేస్తున్నాడు. గతంలో నేరాలు చేయడంతో మాదాపూర్, జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేశారు. నైజీరియా దేశానికి చెందిన డివైన్ ఎబూకా సుజీ అలియాస్ లెబూకా అలియాస్ ఇమాన్యుయెల్ అలియాస్ లెవల్ ఢిల్లీ లో, ఎజియోనైజిలీ ఫ్రాంక్లిన్ ఉ చెన్న అలియాస్ కా లేశి సన్ సిటీలో ఉండూవారు. నైజీరియాకు చెంది ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారు. ఐదుగురు డ్రగ్స్ విక్రయించే నిందితులు హైదర్‌షాకోట్‌లోని జానాబ్ ఫోర్ట్ వ్యూ అపార్ట్‌మెంట్‌లో సమావేశం అ వుతున్నారనే సమాచారం రావడంతో పోలీసులు దాడి చేసి అదుపులోకి తీసుకున్నారు. అంతర్జాతీ య డగ్స్ నెట్‌వర్క్ నడిపిస్తున్న ప్రధాన నిందితుడు డివైన్ ఎబూకా సూజీ ఇండియా నుంచి నైజీరియా కు వెళ్లి అక్కడి నుంచి డ్రగ్స్ దందా నిర్వహిస్తున్నాడు. నైజీరియాకు చెందిన అనోహ బ్లెస్సింగ్ ను నకి లీ పాస్‌పోర్టుతో ఇండియాకు పలుమార్లు పంపిం చి డ్రగ్స్ సరఫరా చేస్తున్నాడు.



అనోహ బెంగళూరు ఉంటూ దేశవ్యాప్తంగా విమానం, రైలులో తిరుగుతూ డీలర్లకు కొకైన్‌ను సరఫరా చేస్తోంది. ఈ క్రమంలోనే అనోహ హైదరాబాద్‌కు 20సార్లు వచ్చినట్లు గుర్తించిన పోలీసులు ముంబై, గోవా, బెంగళూరు ద్వారా ఆరు నెలల్లో 2.6 కిలోల కొకైన్‌ను తీసుకొచ్చినట్లు గుర్తించారు. ఇలా తీసుకుని వచ్చిన అనోహ డ్రగ్స్‌ను డ్రగ్స్ డీలర్లకు విక్రయించింది. అనోహ నకిలీ పాస్‌పోర్టు తీసుకుని 2018లో ఇండియాకు వచ్చింది. పోలీసుల తనిఖీ నుంచి తప్పించుకునేందుకు నకిలీ పాస్‌పోర్టుతో తిరుగుతూ, ఇంటర్నేషనల్ సిమ్ కార్డులను వాడుతోంది, వాటి ద్వారానే వాట్సాప్‌లో సమాచారం చేరవేస్తోంది. నైజీరియా దేశానికి చెందిన అజీజ్ ఇండియాకు 2014లో స్టూడెంట్ వీసాపై వచ్చాడు, ఉస్మానియా యూనివర్సిటీకి నకిలీ డిడి సమర్పించిన కేసులో నిందితుడికి కోర్టు రెండేళ్ల జైలు శిక్ష పడింది. కాలేషీతో కలిసి డ్రగ్స్ విక్రయిస్తున్నాడు. విశాఖపట్టణానికి చెందిన అల్లం సత్యవెంకట గౌతం బెంగళూరకు తరచూ వెళ్లి డ్రగ్స్ కొనుగోలు చేసేవాడు. అక్కడ ఉంటున్న నైజీరియన్లతో స్నేహం పెంచుకున్నాడు, కాలేషీ, అజీజ్ వద్ద

మిగతా 8లో..

## రుణమాఫీ మార్గదర్శకాలు విడుదల

- 2018 డిసెంబర్ 12 నుంచి 2023 డిసెంబర్ 13 వరకు తీసుకున్న పంట రుణాలకు వర్తింపు
- కుటుంబానికి గరిష్టంగా రూ.2లక్షల వరకు మాఫీ
- ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రైతు రుణమాఫీకి సంబంధించిన మార్గదర్శకాలను రాష్ట్ర ప్రభుత్వం సోమవారం విడుదల చేసింది. వ్యవసాయ శాఖ ముఖ్యకార్యదర్శి యం.రఘునందన్‌రావు ఇందుకు సంబంధించి ఉత్తర్వులు జారీ చేశారు. "ప్రతి కుటుంబానికి గరిష్టంగా రూ.2 లక్షల వరకు రుణమాఫీ వర్తించనుంది. 2018 డిసెంబర్ 12 నుంచి 2023 డిసెంబర్ 13 వరకు రైతులు తీసుకున్న పంట రుణాలకు ఈ పథకం వర్తిస్తుంది. రైతు కుటుంబం గుర్తింపునకు రేషన్ కార్డును ప్రామాణికంగా పరిగణిస్తారు. రుణ ఖాతా లోని ఆధార్ సంఖ్య, పాస్‌బుక్‌ను ఆహారభద్రత కార్డుల డేటా బేస్‌కు అనుసంధానం చేసి, లబ్దిదారుల ను గుర్తిస్తారు. ఇందుకోసం ప్రత్యేక వెబ్ పోర్టల్ ఏర్పాటు చేయనున్నారు. రుణమాఫీ నగదు నేరుగా లబ్దిదారుల రుణ ఖాతాల్లోనే జమ కానుంది. ఆరోహణ క్రమంలో సొమ్ము విడుదల చేయనున్నారు. మహిళా సంఘాలు, జేఎల్‌జీ, ఆర్ఎంజీ, ఎల్ఈసీఎస్ రుణాలకు, రీ-షెడ్యూల్ చేసిన రుణాలకు మాఫీ వర్తించదు. రుణమాఫీపై రైతుల సందేహాలు తీర్చేందుకు ప్రత్యేక విభాగం ఏర్పాటు చేయనున్నారు. రైతుల నుంచి వచ్చే ఫిర్యాదులను 30 రోజుల్లో పరిష్కరిస్తారు. మరిన్ని వివరాలకు వెబ్ పోర్టల్, లేదా మండల సహాయ కేంద్రాలను సంప్రదించాలి" అని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

రుణమాఫీ మార్గదర్శకాలు : తెలంగాణలో భూమి కలిగి ఉన్న ప్రతి రైతు కుటుంబానికి రూ. 2 లక్షల వరకు రుణమాఫీ వర్తిస్తుంది.

ఈ పథకం స్వల్పకాలిక పంట రుణాలకు వర్తిస్తుంది.




రాష్ట్రంలో ఉన్న షెడ్యూల్డ్ బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు, జిల్లా సహకార కేంద్ర బ్యాంకులు.. వాటి బ్రాంచ్‌ల నుంచి రైతులు తీసుకున్న పంట రుణాలకు ఈ పథకం వర్తిస్తుంది. 2018 డిసెంబర్ 12 నుంచి 2023 డిసెంబర్ 13 వరకు తీసుకున్న పంట రుణాలకు వర్తింపు ఈ పథకం కింద ప్రతి రైతు కుటుంబం రూ. 2 లక్షల వరకు పంట రుణమాఫీకి అర్హులు. 09.12.2023 తేదీ నాటికి బకాయి ఉన్న అసలు, వర్తింపయ్యే వడ్డీ మొత్తం పథకానికి అర్హత కలిగి ఉంటుంది.

రైతు కుటుంబాలను నిర్ధారించడానికి పౌరసరఫరాల శాఖ వారు నిర్వహించే ఆహార భద్రత కార్డు(రేషన్ కార్డు) డేటాబేస్ ప్రామాణికంగా పరిగణిస్తారు.

అర్హత గల రుణమాఫీ మొత్తాన్ని డీబీటీ పద్ధతిలో నేరుగా లబ్దిదారుల రైతు రుణఖాతాలకు జమ చేస్తారు. పీఏసీఎస్ విషయంలో రుణమాఫీ మొత్తాన్ని డీసీసీబీ

మిగతా 4లో..

## బోనాల్లో ప్రొటోకాల్ రగడ

- చెక్కుల పంపిణీలో వివాదం
- నేలపై కూర్చొని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి నిరసన
- ప్రజాప్రతినిధులను గౌరవించే సంప్రదాయమిదేనా అంటూ విమర్శ

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

మహేశ్వరం నియోజకవర్గంలో ప్రొటోకాల్ వివాదం రాజుకుంది. బోనాల పండుగ చెక్కుల పంపిణీ సందర్భంగా అధికారులు ప్రొటోకాల్‌ను పూర్తిగా ఉల్లంఘించారంటూ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి కింద కూర్చొని నిరసన తెలిపారు. ప్రొటోకాల్ పాటించకుండా ప్రజలచే ఎన్నికైన ఎమ్మెల్యేలను అగౌరపరుస్తున్నారని, ప్రజాప్రతినిధులను గౌరవించే సంప్రదాయం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేర్చుకోవాలని అన్నారు. వివరాల్లోకెళ్తే.. ఆషాఢ మాసం బోనాల దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఆర్కేపురం డివిజన్‌లోని ఖిల్లా మైసమ్మ దేవాలయం ఆవరణలో సోమవారం దేవాలయాలకు చెక్కుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డితో పాటు ప్రభుత్వ సలహాదారు వేణుగోపాల్‌రావు హాజరయ్యారు. కాంగ్రెస్ మహేశ్వరం ఇన్‌చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డిని స్టేజ్‌పైకి పిలవడంతో వివాదం తలెత్తింది. అలాగే ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి మద్దతుదారులను ఆలయంలోకి అనుమతించలేదు. దాంతో ఎమ్మెల్యే ఎగ్జిక్యూటివ్ అధికారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తల మధ్య ఘర్షణ వాతావరణం తలెత్తింది. అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన వ్యక్తులను వేదికపైకి అనుమతించడం ప్రొటోకాల్ ఉల్లంఘనేనంటూ బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఎమ్మెల్యే నేలపై బైటాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇక్కడ ఎమ్మెల్యేతో పాటు ఓడిపోయిన అభ్యర్థి కూడా స్టేజ్ మీద ఉన్నారంటే, కొడంగల్‌లో కూడా ఓడిపోయిన అభ్యర్థిని తీసుకొచ్చి ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొనే విధంగా ఒక చట్టాన్ని తీసుకురావాలని అన్నారు. తనపై ఓడిపోయిన లక్ష్మారెడ్డిని ప్రభుత్వ కార్యక్రమాల్లో స్టేజీపై కూర్చోబెట్టడం సరైంది కాదన్నారు. ఓడిపోయిన వారిపై ప్రేమ ఉంటే వారి పార్టీ కార్యక్రమాల్లో నెత్తిపై కూర్చోబెట్టుకొని ఊరేగొచ్చని తెలిపారు. ప్రభుత్వం తమదేనని ఇష్టం వచ్చినట్టు వ్యవహరిస్తే ప్రజలు తిరగబడతారని హెచ్చరించారు.

మిగతా 5లో..

జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

మంగళవారం,
16-07-2024



## ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**అధికారులకు కలెక్టర్ సూచన**

**ప్రజావాణికి 91 ఫిర్యాదులు**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 91 ఫిర్యాదులు అందాయి.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, నగరపాలక సంస్థ కమిషనర్ మకరందు,డీఆర్డీఓ సాయగౌడ్,డీపీఓ చక్రవర్తుల తరుణ్, నిజామాబాద్ ఏ.సీ.పీ రాజా వెంకట్ రెడ్డి లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.కాగా,అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న బీఆర్ఎస్వీ విద్యార్థి నాయకుల అక్రమ అరెస్ట్ లు



టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం

ఎన్నికల మ్యానిఫెస్టోలో కాంగ్రెస్ ఇచ్చిన హామీల మేరకు ఏటా రెండు లక్షల ఉద్యోగాల భర్తీ,జాబ్ క్యాలెండర్ విడుదల,మెగా డీఎస్సీ నోటిఫికేషన్,గ్రూప్ 2,3 పోస్టుల పెంపు,డీఎస్సీ పరీక్షల వాయిదా,గ్రూప్-1 మెయిన్‌కు 1:100 పద్ధతిలో అభ్యర్థులను పిలవాలనే డిమాండ్లతో సోమవారం రాష్ట్ర సచివాలయం ముట్టడికి పిలుపునిచ్చిన నిరుద్యోగులు.బీఆర్ఎస్వీ మునుగోడు నియోజకవర్గం అధ్యక్షులు నలపరాజు రమేష్,బిఆర్ఎస్ యూత్ నాయకులు అడెపు సురేష్ కుమార్ అక్రమ అరెస్ట్ చేసిన నారాయణపురం పోలీసులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని విధాలా నిరుద్యోగుల మోసం చేసి మాటల తో కాలయాపన చేస్తూ తన నిర్బంధాలతో నిరుద్యోగుల ఉద్యమాలను ఆపలేరు అని పేర్కొన్నారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ పోచమ్మ దేవాలయం నిర్మాణానికి ఆర్థికసాయం అందించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

**కార్పొరేటర్‌కి కృతజ్ఞతలు తెలియ చేసిన కాలనీ వాసులు**



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

124 డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని పీజేఆర్ నగర్లో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ రేణుక ఎల్లమ్మ పోచమ్మ దేవాలయానికి స్లాబ్ నిర్మాణం కొరకు ఆర్థికసహాయం అందించిన డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కొబ్బరికాయ కొట్టి నిర్మాణ పనులను ప్రారంభించడం జరిగింది. దేవాలయం నిర్మాణానికి ఆర్థికసాయం అందించి, సహకరించిన కార్పొరేటర్ కి కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలియచేసారు. కార్యక్రమంలో సయ్యద్, జి.రవి, అగ్రవాసు, సంగమేష్, బాలస్వామి, రవీందర్, అజామ్, బాలస్వామి సాగర్, నరసింగ్, శ్రీనివాస్, మనోహర్, పరశురాం, బాబు, దేవా, రాజయ్య, చక్రధర్, అరుణ, పుట్టం దేవి, బుజమ్మ, తదితరులు పాల్గొన్నారు...

## శంకర్‌పల్లి మున్సిపల్ తై బజార్ టెండర్‌ను 15 లక్షల 50 వేలకు దక్కించుకున్న శోభ పెంట రాజ్



టైమ్స్ ఆఫ్ వార్త - శంకర్ పల్లి

సోమవారం నిర్వహించిన శంకర్ పల్లి తై బజార్ టెండర్ వేలంపాటలో అందరికంటే అత్యధికంగా వేలంపాట 15,50,000 రూపాయలు పాడి శోభ పెంట రాజ్ దక్కించుకున్నారు, ఈ వేలం పాటలో నలుగురు పాల్గొన్నారు రాజేశ్వర్ గౌడ్ గోపాల్ రెడ్డి సత్యనారాయణ గౌడ్ పాల్గొనగా శోభ పంట రాజ్ 15 లక్షల 50 వేలకు దక్కించుకున్నారు మున్సిపల్ చైర్‌పర్సన్ సాత విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్ వారిని సన్మానించారు,ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ ప్రజలు రైతులు మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో కమిషనర్ శ్రీనివాస్ మునిసిపల్ వైస్ చెర్మన్ బి.వెంకటరాంరెడ్డి, మున్సిపల్ మేనేజర్ పాల్గొన్నారు

# పెన్షనర్ల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం తగదు

**పెన్షనర్ల సమస్య పరిష్కరించేందుకు ప్రభుత్వం చొరవ చూపాలి**

**ధర్నా చౌక్ వద్ద రిటైర్డ్ ఉద్యోగుల ధర్నాలో రిటైర్డ్ డిఆర్ఓ మహేష్**

**పలుమార్లు విన్నవించుకున్నా ఫలితం కనిపించకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా ధర్నా**

**రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రామ్ మోహన్ రావు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

న్యాయ మైన రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం చొరవ చూపాలని,40 సంవత్సరాల పాటు ప్రభుత్వానికి,ప్రజలకు సేవలందించి జీవిత చరమాంకంలో నున్న పెన్షనర్ల పట్ల నిర్లక్ష్యం వహించటం ప్రభుత్వానికి తగదని రిటైర్డ్ డిఆర్ఓ మహేష్ అన్నారు.సోమవారం రాష్ట్ర ప్రభుత్వ



పెన్షనర్ల జేఏసీ ఆధ్వర్యంలో నిజామాబాద్ పాత కలెక్టరేట్ ఎదుట ఉన్న ధర్నా చౌక్ లో జరిగిన ధర్నా శిబిరాన్ని ముఖ్య అతిథిగా హాజరైన ఆయన ప్రారంభించారు.రిటైర్డ్ ఉద్యోగులు పెద్ద ఎత్తున నల్ల బ్యాడ్జీలను ధరించి ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు.పెన్షనర్ల జేఏసీ నాయకులు ఎల్.శ్రీధర్ అధ్యక్షతన జరిగిన ఈ ధర్నా కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కే.రామ్మోహన్ రావు మాట్లాడుతూ ఎన్నికల సందర్భంలో కాంగ్రెస్ పార్టీ రిటైర్డ్ ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని పలుసార్లు ప్రభుత్వానికి, అధికారులకు విన్నవించుకున్నా ఫలితం రానీ కారణంగా విసిగి వేసారి రాష్ట్ర వ్యాప్తంగా ఈ ధర్నా కార్యక్రమాలు చేపట్టాల్సి వచ్చిందన్నారు.నాలుగు డిఏలు పెండింగ్‌లో ఉన్నాయని, నగదు రహిత వైద్యం ఎండమావిగా మారిందనీ ఆయన అన్నారు.డి టి ఎఫ్ రాష్ట్ర నాయకుడు శాంతన్ మాట్లాడుతూ అధికారంలోకొచ్చి ఎనిమిది నెలలైనా రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడానికి ముందుకు రాకపోవటం శోచనీయమని ఆయన అన్నారు.398 రూపాయలు వేతనంపై పని చేసిన స్పెషల్ టీచర్లకు అదనపు ఇంక్రిమెంట్లు ఇవ్వాలని ఎన్నో రోజులుగా పోరాటం చేస్తున్నామని,తక్షణమే సమస్యను పరిష్కరించాలని జేఏసీ నాయకులు ముత్తారం నరసింహస్వామి డిమాండ్ చేశారు.మార్కెటింగ్ శాఖలో రిటైర్ అయిన ఉద్యోగులకు నెల నెల పెన్షన్ అందటం లేదని,ఎంప్లాయిస్ హెల్త్ స్కీముకు నోచుకోలేదని మార్కెటింగ్ నాయకులు రాజేందర్ అన్నారు.ధర్నా అనంతరం జేఏసీ ప్రతినిధి బృందం జిల్లా కలెక్టర్ కు పరిష్కరించాల్సిన సమస్యలకు సంబంధించిన వినతి పత్రాన్ని సమర్పించారు.ఈ కార్యక్రమంలో పెన్షనర్ల ఆర్మూర్ బాబాగౌడ్, బోధన్ కృష్ణారావు, సీర్ప హనుమాన్లు, లావు వీరయ్య,హమీద్,ఈవిల్ నారాయణ, లైబ్రరీ గంగారాం, స్వరూప రాణి, శాంతాబాయి, సుదర్శన్ రావు, ప్రసాద్ రావు, భోజరావు, లక్ష్మీనారాయణ,పూర్ణచంద్రరావు పాల్గొన్నారు.

## పొదుపు మహిళా సమాఖ్యలకు గౌరవ వేతనం ఇవ్వాలి

**గత 20 సం. లను నుండి రూపాయి లేకుండా వెట్టిచాకిరి చేస్తున్నారు..**

**ప్రభుత్వాలు, జీహెచ్ఎంసీ అధికారులు స్పందించి గౌరవ వేతనాలు ఇవ్వాలి**

**సీఐటీయూ మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ మండల పరిధిలోని చెరబండరాజు నగర్ కమ్యూనిటీ హాల్ లో జరిగిన పొదుపు మహిళ సమాఖ్య లీడర్ల సమావేశంలో సీఐటీయూ యూనియన్ లో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ మాట్లాడుతూ మహిళ సమాఖ్య లీడర్ లకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే గౌరవ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత 20సం.గా పొదుపు సంఘాలు పెడుతూ వడ్డీలను వసూళ్లు చేసి జీహెచ్ఎంసి కి ఇస్తున్నారు. ప్రతి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకుపోతున్నారు 20 సం. లను నుండి రూపాయి లేకుండా వెట్టిచాకిరి చేస్తున్నారు ప్రభుత్వాలు, జీహెచ్ఎంసీ అధికారులు స్పందించి మాకు గౌరవ వేతనాలు ఇస్తారని వేయి కళ్ళతో ఎదురు చూస్తున్నారు. వారి ఆశలు నిరాశాలుగానే మిగిలాయని, మా శ్రమను గుర్తించి తక్షణమే మాకు గౌరవ వేతనం



ఇవ్వాలని,పక్షంలో ఆందోళనలు,పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ సీనియర్ నాయకురాలు,ఏ. విజయ మహిళ సమాఖ్య లీడర్ లు గణిక,దేవి, సంతోషి ,స్వరూప,లావణ్య,అనంతలష్మీ,సరస్వతి,యోగేశ్వరీ,భాగ్యలక్ష్మి,లత,మధులత,కవిత,అన్నపూర్ణ, బిబి ఎస్కె, వెంకటేశ్వరి,శ్రీదేవి, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు...

## లోపాలను సవరించి ఆస్కారం ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

**అర్జీదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ సానుకూలంగా స్పందించాలి**

**సాంకేతిక సమస్యలతో కూడిన దరఖాస్తుల వివరాలను రిజిస్టర్ లో నమోదు చేయాలి**

**ప్రజా పాలన సేవా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

చిన్న చిన్న లోపాలను సవరించి పరిష్కారానికి ఆస్కారం ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సంబంధిత సిబ్బందికి ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని నగరపాలక సంస్థ జోన్-4 లో గల కంటేశ్వర్ వాటర్ ట్యాంక్ వద్ద కొనసాగుతున్న ప్రజా పాలన సేవా కేంద్రాన్ని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సోమవారం తనిఖీ చేశారు.ఆరు గ్యారంటీల అమలు కోసం ప్రభుత్వం ప్రజా పాలన చేపట్టి, ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించిన విషయం విదితమే.అయితే పలు కారణాల వల్ల ఉచిత విద్యుత్,సబ్సిడీ గ్యాస్ సిలిండర్ పథకాలు పొందలేకపోతున్న అర్హులైన వారికి లబ్ది చేకూర్చాలనే సంకల్పంతో ప్రభుత్వం ప్రజాపాలన సేవా కేంద్రాలను కొనసాగిస్తోంది.ఈ నేపథ్యంలో కలెక్టర్ సేవా కేంద్రాన్ని సందర్శించి దరఖాస్తులు పరిష్కరిస్తున్న తీరును పరిశీలించారు. దరఖాస్తుదారులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. చిన్నచిన్న లోపాలను సవరించి పరిష్కారానికి ఆస్కారం ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ సిబ్బందిని ఆదేశించారు. సాంకేతిక సమస్యలతో కూడిన దరఖాస్తుల సమగ్ర వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేయాలని సూచించారు.అర్జీదారులతో మర్యాద పూర్వకంగా వ్యవహరిస్తూ వారి సమస్యలపై సానుకూలంగా స్పందించాలన్నారు. కలెక్టర్ వెంట నగర పాలక సంస్థ కమిషనర్ ఎం. మకరంద్, ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ కార్తిక్ తదితరులు ఉన్నారు.

## సామాజికంగా బలపడాలంటే రాజ్యాధికారం అవసరం

**రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ ఈరవత్రి అనిల్**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఏ జాతి అయినా ఆర్థికంగా సామాజికంగా, బలపడాలంటే రాజ్యాధికారం అవసరమని తెలంగాణ రాష్ట్ర ఖని జాభివృద్ధి సంస్థ చైర్మెన్ ఈరవత్రి అనిల్ అన్నారు.పద్మశాలీలు రాజకీయంగా ఎదిగేందుకు ఐక్యంగా ముందుకు సాగాలని ఆయన సూచించారు.రాష్ట్ర ఖని జాభివృద్ధి సంస్థ చైర్మెన్ గా నియమితులైన తర్వాత మొట్టమొదటి సారిగా నిజామాబాదుకు వచ్చిన ఈరవత్రి అనిల్ కు నిజామాబాదు నగర పద్మశాలి సంఘం ఆద్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. నిజామాబాదు నగరంలోని కోటగల్లిలో ఉన్న నగర పద్మశాలి సంఘ భవనంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో నగర పద్మశాలి సంఘంతో పాటు వివిద తర్వా సంఘాల ఆద్వర్యంలో అనిల్ కు ఘన సత్కారం చేశారు. ఈ సందర్భంగా ఈరవత్రి అనిల్ మాట్లాడుతూ రాజ్యాధికారం దిశగా పద్మశాలీలు అడుగులు వేయాలన్నారు. రాబోయే రోజుల్లో పద్మశాలీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పెద్దపీట వేస్తుందని హామీ ఇచ్చారు. నామినేటెడ్ పదవుల్లో కూడా ప్రాధాన్యత కల్పిస్తామన్నారు. పద్మశాలి భవనం కోసం రెండెకరాల భూమి కేటాయింపజేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో నగర పద్మశాలి సంఘం అధ్యక్షుడు గుజ్జేటి వెంకట్ నర్సయ్య, జిల్లా సంఘం అద్యక్ష కార్యదర్శులు డి. యాదగిరి, పుల్గం హన్మాండ్లు, కాంగ్రెస్ నాయకులు గడుగు గంగాధర్, నరాల రత్నాకర్, జిల్లా పద్మశాలి యువజన సంఘం గౌరవాద్యక్షులు డాక్టర్ బొద్దుల రాజేంద్రప్రసాద్, నగర సంఘం ప్రతినిధులు అవదూత దశరథం, గంట్యాల వెంకట నర్సయ్య, కైరంకొండ విఠల్, బింగి మోహన్, జిల్లా పద్మశాలి సంఘం సలహాదారులు రాపెల్లి గురుచరణ్, మార్కండేయ మందిర కమిటీ చైర్మెన్ లక్కవత్రి దేవిదాస్, నగర పద్మశాలి మహిళా అధ్యక్షురాలు బల్ల లక్ష్మిభాయి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ జన్మదిన వేడుకలు




**శుభాకాంక్షలు తెలియ జేసిన జీవిఆర్, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, శేరి సతీష్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

బాణాసంచా పేలుళ్లు,డప్పుల మోతలు,కార్యకర్తల నృత్యాలు,భారీ కేక్ కటింగ్ లు,అన్నదానాలు,ఉచిత వైద్య శిబిరాలు,మొక్కలు నాటడం,జై కాంగ్రెస్ జై జై బండి రమేష్ వంటి నినాదాలు, ఇది సోమవారం కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ జన్మదినం సందర్భంగా కూకట్పల్లి నియోజకవర్గంలో పరిస్థితి. కూకట్పల్లి నియోజకవం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ జన్మదిన వేడుకలు సోమవారం మూసాపేట రాయల్ ఫంక్షన్ హాల్ లో కార్యకర్తల ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరిగాయి గొట్టిముక్కల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో రమేష్ పుట్టినరోజు వేడుకలకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు భారీ కేక్స్ కట్ చేశారు. వేల మంది కార్యకర్తలకు ఇక్కడ అన్నదానం నిర్వహించారు కెపిహెచ్బి కాలనీలో నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. విద్యుత్ కార్యాలయం వద్ద మొక్కలు నాటారు ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. అన్నదానం ఏర్పాటు చేశారు. రమ్య గ్రౌండ్ వద్ద బచ్చు రాజా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కేకును కట్ చేసి పేదలకు ఆహార ప్యాకెట్లను పంపిణీ చేశారు. బచ్చు మల్లి, శివచౌదరి, బాబ్జి ఆధ్వర్యంలో కేపీ హెచ్ బి బస్టాండ్ వద్ద ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ వేడుకల్లో శేర్లింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీష్ గౌడ్, నాగిరెడ్డి, తూము వేణు, పుష్పరెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు లక్ష్మి , లక్ష్మయ్య, మాజీ కౌన్సిలర్లు డివిజన్ అధ్యక్షులు కార్యకర్తలు నాయకులు హాజరై రమేష్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.

TIMES OF VARTHA (16-07-24)_times of varha main (13-2).qxd 7/16/2024 6:25 AM Page 3



# ముందస్తు జాగ్రత్తలతో సీజనల్ వ్యాధులు ప్రబలవు

### వెంకటేశ్వర్ రావు....

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ముందస్తు జాగ్రత్తలతో డెంగ్యూ,మలేరియా,సీజనల్ వ్యాధులు ప్రబలకుండా,నియంత్రణకు చర్యలు తీసుకోవాలని ఎడపల్లి వైద్య ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో విద్యార్థులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈమేరకు సోమవారం మండలంలోని జన్కంపేట్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు డెంగ్యూ, మలేరియా,సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా సబ్ యూనిట్ ఆఫీసర్ వెంకటేశ్వర్ రావు, వైద్య సిబ్బంది విద్యార్థులకు పలు సూచనలు,సలహాలు చేశారు. డెంగీ వ్యాధి ప్రాణాంతకమని కొన్ని జాగ్రత్తలు పాటిస్తే దోమకాటు ద్వారా వచ్చే మలేరియా,డెంగీ వ్యాధులనుండి రక్షణ పొందవచ్చని తెలియజేశారు. ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభమైనదని ఈసమయంలో దోమలు వృద్ధి చెంది డెంగీ ఎక్కువగా వచ్చే అవకాశం వున్నదని దీనిని నివారించడానికి ప్రతి ఒక్కరు ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని అన్నారు. అందులో భాగంగా ఇంట్లో నీరు నిలువ ఉంచుకునే ట్యాంకులు,నీటి తొట్టెలు,డ్రమ్ములు శుభ్రపరచుకొని ఆరిన తరువాత మళ్ళీ కొత్త నీరు నింపుకొని వాటిపై మూతలు పెట్టుకోవాలని తెలిపారు.ఇంటి ముందు మురుగు నీటికాలువలు శుభ్రంగా పారేటట్లు చూసుకోవాలని,ఇంటి పరిసరాలలో ప్లాస్టిక్ వస్తువులు, పాత డబ్బాలు,వాడిన కొబ్బరి బొండాలు,పాత టైర్లు లేకుండా చూసుకోవాలని సూచించారు. ఈవిదంగా దోమలు వృద్ధి కాకుండా చూసుకోవడం ద్వారా ఈ వ్యాధిని నివారించవచ్చని తెలిపారు. అలాగే మనం తినే ఆహారం వల్ల వాంతులు విరోచనాలు ప్రభలే ప్రమాదముందని భోజనానికి ముందు చేతులను హ్యాండ్ వాష్ తో గానీ సబ్బుతో గానీ శుభ్రంగా కడుగుకోవాలని ప్రతీ ఒక్కరూ పరిశుభ్రత పాటించాలని అన్నారు. వాంతులు,వీరేచనాలు ప్రభలితే నీరసం రాకుండా ఓఆర్ఎస్ ను తరచుగా తీసుకోవాలని వెంటనే ఆసుపత్రికి వెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు రాజేశ్వర్, దేవేందర్, పావని,ఏఎన్ఎంలు, ప్రధానోపాధ్యాయుడు,ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు, తదితరులు ఉన్నారు.

## భీమన్న ఉత్సవాలు



టైమ్స్ అఫ్ వార్త - మెండోరా

సోంపేట గ్రామంలో భీమన్న ఉత్సవాలు ఘనంగా జరుపుకున్నారు భీమన్న దేవుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని భీమన దేవుని ఆలయ కమిటీ సభ్యులు మరియు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు ప్రత్యేక పూజలు నిర్వహించినారు ఈ పూజా కార్యక్రమంలో ఈ సాయిలు చందు రాములు తోట లోకేష్ నరసయ్య గణపతి రాములు తదితరులు పాల్గొన్నారు

## అమ్మ మాట అంగన్వాడి బడిబాట ప్రారంభం



చంద్రుగొండ టైమ్స్ అఫ్ వార్త

మండల పరిధిలోని తిప్పనపల్లి గ్రామ పంచాయతీలో అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమాన్ని చంద్రుగొండ ఐసీడీఎస్ ప్రాజెక్టు సిడిపిఓ నిర్మల జ్యోతి ఆధ్వర్యంలో సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సిడిపిఓ నిర్మల జ్యోతి ఆమె మాట్లాడుతూ.. ఈనెల 15వ తేదీ నుంచి 20వ తేదీ వరకు ప్రాజెక్టు పరిధిలో ఉన్న అన్ని గ్రామాల్లో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా 2 సంవత్సరాలు నిండిన పిల్లలను అంగన్వాడీ కేంద్రంలో చేర్పించాలని ప్రజలకు తెలిపారు. అంగన్వాడీ కేంద్రంలో నర్సరీ తరగతులు నిర్వహించటం జరుగుతుందన్నారు.ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు పంపించకుండా అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని కోరారు. అంతకంటే ముందు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు సుజాత, రాణి, ఎంపీటీసీ లంక విజయలక్ష్మి, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు బాల్య దశ నుండి వ్యవసాయంపై అవగాహన పెంచుకోవాలి





టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

దేశ ఆర్థిక పరిపుష్టికి రైతన్నలే జీవనాధారమని జాతీయ ఉత్తమ రైతు అవార్డు గ్రహీత, జైతపూర్ వాసి కరటూరి పాపారావు అన్నారు. సోమవారం ఎడపల్లి మండల కేంద్రం శివారులోని తెలంగాణా రాష్ట్ర బాలికల గురుకుల పాఠశాల, కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాడిపంటల తీరుపై విద్యార్థులకు ఆయన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రస్తుత కాలంలో ఉద్యోగాల పేరుతో వ్యవసాయంపై మక్కువ తగ్గిందని ప్రతీ ఒక్కరూ బాల్యదశనుండే వ్యవసాయంపై అవగాహన పెంచుకోవాలని అన్నారు. వ్యవసాయంలో సేంద్రీయ పద్ధతుల ద్వారా వరి పంట పండిస్తే ఆరోగ్యానికి మంచి ఫలితాలు ఉంటాయన్నారు. సాంకేతిక పద్ధతుల ద్వారా సేంద్రియ వ్యవసాయం చేస్తే అధిక దిగుబడులు వస్తాయి అన్నారు. ఎరువులను అధికంగా వాడడంతో ఆహారంలో కల్తీ ఏర్పడి జబ్బులు వస్తున్నాయన్నారు. అనంతరం అమూల్ డైరీ సంస్థలో పనిచేసిన విశ్రాంత ఉద్యోగి వివేకానంద రెడ్డి మాట్లాడుతూ... పాలలో కల్తీ లేకుండా చూడాలని అలాంటి వాటిని వాడాలని సూచించారు. పాలు వినియోగం ఇంట్లో భాగమైనందున కల్తీ లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సుహాసిని రెడ్డి, జైతాపూర్ సింగిల్ విండో అధ్యక్షుడు సత్యనారాయణ చౌదరి, ఎల్లయ్య యాదవ్, అనూష, దీప్తి, తదితరులు ఉన్నారు.

## లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో గోరింటాకు వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణి ఏరియా లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని సోమవారం గోరింటాకు వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఇల్లందు క్లబ్లో నిర్వహించిన ఈకార్యక్రమానికి లేడీస్ క్లబ్ ఏరియా అధ్యక్షురాలు ఏ సవిత మనోహర్ ముఖ్య అతిథిగా హాజరై, కార్యక్రమానికి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,ఆషాడ మాసంలో ప్రతి ఆడపిల్ల తన చేతులకు,కాళ్లకు అందంగా గోరింటాకు పెట్టుకొని మురిసిపోతారని తెలిపారు. ఆషాడ మాసంలో వర్షాలు అధికంగా పడుతుండటంతో వాతావరణం చల్లగా మారుతుందని, దీంతో క్రిములు,పెరిగి రోగాలు వ్యాపిస్తాయని తెలిపారు. అదే సమయంలో వర్షాలు ఎక్కువ పడడం వల్ల వాతావరణం చల్లబడి,శరీరంలో వేడి అలానే ఉంటుందని,బయట వాతావరణంతో సమానంగా శరీరం మారకపోవడంతో ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. గోరింటాకులో వేడిని తగ్గించే గుణం ఉండటంతో పాటు రోగనిరోధకశక్తిని పెంచి,రక్తప్రసరణ సక్రమంగా జరిగేలా చేస్తుందని,అందుకే ప్రతి ఒక్కరు ఆషాడం మాసంలో గోరింటాకు పెట్టుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో లేడీస్ క్లబ్ కార్యదర్శి శ్రీవాణి,కోశాధికారి కవిత, గేమ్స్ కార్యదర్శి ఊర్మిళ కమిటీ సభ్యులు సుప్రియ, సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు విఫలం

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



జిల్లాలో ఉన్న ప్రజా సమస్యలను పరిష్కరించడంలో జిల్లాలోని ముగ్గురు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు పూర్తిగా విఫలమయ్యారని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్ ఆరోపించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్ అధ్యక్షతన జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ముందుగా జిల్లా పార్టీ కార్యాలయంలో పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ,ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావుకు మంత్రి పదవి ఉన్న శ్రద్ధ,ప్రజా సమస్యల పరిష్కరించడంలో లేదని విమర్శించారు. ప్రేమ్ సాగర్ రావు గత ఎన్నికల సమయంలో ఎన్నికల్లో గెలిచిన వంద రోజుల్లోనే ఎల్లంపల్లి బాధితుల సమస్యలు పరిష్కరిస్తారని హామీ ఇచ్చి,ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. జిల్లా మంచిర్యాల-అంతర్గాం వంతెన నిర్మాణంపై ఊసే లేకుండా పోయిందన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల సమయంలో రైతులకు, మహిళలకు, యువతకు, నిరుద్యోగులకు అనేక హామీలు ఇచ్చి, ఇప్పటివరకు ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై, గత ఎన్నిక సమయంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకు బిజెపి ఆధ్వర్యంలో పోరాటాలు చేయాలని జిల్లా కార్యవర్గంలో తీర్మానించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రజనీష్ జైన్,పెద్దపల్లి పురుషోత్తం, కొయ్యాల ఏమాజీ,అమరాజుల శ్రీదేవి,అందుగుల శ్రీనివాస్,బూస నర్సింహులు,ముదాం మల్లేష్,జిల్లా కార్యవర్గ సభ్యులు,మండల అధ్యక్షులు,మండల ఇంచార్జ్ లు పాల్గొన్నారు.

## రైతు సదస్సును జయప్రదం చేయండి

### సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు ముద్దమల్ల భార్గవ్



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

పెద్దపల్లి జిల్లాలోని గోదావరిఖని పట్టణంలో కల సింగరేణి కమ్యూనిటీ హాల్లో జూలై 21న నిర్వహించే రైతు సదస్సును జయప్రదం చేయాలని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు ముద్దమల్ల భార్గవ్ పిలుపునిచ్చారు. సోమవారం మంచిర్యాల జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలో రైతు సదస్సు కరపత్రాలు విడుదల చేశారు. ఈసందర్భంగా భార్గవ్ మాట్లాడుతూ, ప్రజలు బ్రతకడానికి అన్నం పెట్టే రైతన్నలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతూ, ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల సమస్యలు పరిష్కరించకుండా, గిట్టుబాటు ధర కల్పించకుండా, కాలయాపన చేస్తూ, రైతులను ఇబ్బందుల గురి చేస్తున్నారని ఆరోపించారు. రైతు సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న రైతు సదస్సుకు ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొఫెసర్ కోదండరాం, ప్రొఫెసర్ కాసీం, భారత్ బచావో నాయకులు గాదె ఇన్నారెడ్డి, డాక్టర్ గోపీనాథన్, తిరుపతయ్య, ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్, హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రియాజ్ అహ్మద్ లతో పాటు పలువురు ప్రజాసంఘాల నాయకులు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని తెలిపారు. జిల్లాలోని రైతులు, కార్మికులు, కర్షకులు, విద్యార్థులు, ఉద్యోగులు, మేధావులు, మహిళలు, ప్రతి ఒక్కరు అధిక సంఖ్యలో హాజరై, రైతు సదస్సును విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్, దుర్గా సిద్ధార్థ రామ్మూర్తి, దుర్గం కుమార్, చంద్రగిరి శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే ఎన్నికల్లో అన్ని స్థానాలు సాధించేందుకు బిజెపి పటిష్టంగా ఉంది





### భారతీయ జనతా పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో

### ఎంపీ ధర్మపురి అరవింద్ దిశా నిర్దేశం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

రాబోవు ఎన్నికల్లో ఎమ్మెల్యే స్థానాలను తిరిగి మళ్ళీ ఎంపీ స్థానాన్ని కైవసం చేసుకుని జిల్లాల్లో భారతీయ జనతా పార్టీ పోలింగ్ బూత్ స్థాయి నుంచి పటిష్టంగా ఉందని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అరవింద్ అన్నారు. భారతీయ జనతా పార్టీ నిజామాబాద్ జిల్లా కార్యవర్గ సమావేశం బిజెపి జిల్లా అధ్యక్షుడు దినేష్ పటేల్ కులాచారి అధ్యక్షతన నిజామాబాద్ పట్టణంలోని శ్రావ్య గార్డెన్స్ లో జరిగింది. ఈ కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథులుగా నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు అర్వింద్ ధర్మపురి, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీ ధర్మపురి అరవింద్ మాట్లాడుతూ.. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో నిజామాబాద్ జిల్లాలో అత్యధికంగా జడ్పిటిసి స్థానాలను గెలుచుకొని జిల్లా పరిషత్ చైర్మన్ ను కైవసం చేసుకోవాలని అన్నారు. అదేవిధంగా అధికంగా సర్పంచులు, ఎంపిటిసి స్థానాలు గెలుపొందడానికి కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. పార్టీని నమ్మి ఓటు వేసిన ప్రజలకు ధన్యవాదాలు.. అధ్యక్షుడు దినేష్ కులచారి అనంతరం భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులచారి మాట్లాడుతూ భారత ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ మూడోసారి ఎన్నిక కావడానికి, నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు అర్వింద్ ధర్మపురి రెండవసారి గెలుపొందడానికి భారతీయ జనతా పార్టీని నమ్మి ఓట్లు వేసిన ప్రజలందరికీ, బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు ధన్యవాదాలు తెలిపారు. భారతీయ జనతా పార్టీని పోలింగ్ బూత్ స్థాయి నుంచి మరింత బలోపేతం చేయడానికి ఈ గెలుపు మాకు ఎంతో బలాన్ని చేకూరుస్తుందని అన్నారు. అత్యధిక స్థానాలు సాధించి మేయర్ సీట్ సొంతం చేసుకుందాం.. అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా మాట్లాడుతూ గత ఎన్నికల్లో 28 కార్పొరేటర్ స్థానాలను గెలుచుకున్నామని, వచ్చే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో అత్యధిక స్థానాలలో గెలుపొంది నిజామాబాద్ మేయర్ సీటు కైవసం చేసుకోవడానికి కార్యకర్తలు అందరూ సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యేగా ఓడి అధికార దుర్వినియోగం చేయడాన్ని ఖండిస్తున్నాం.. ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గాలలో గెలుపొందిన ఎమ్మెల్యే కంటే ఓడిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు అధికారం చెలాయిస్తూ అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ అభివృద్ధికి ఆటంకాలు కలిగించడాన్ని భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. అభివృద్ధికి అడ్డుపడితే సహించేదే లేదని హెచ్చరించారు. అనంతరం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డి మోహన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల గురించి, రైతాంగ సమస్యల గురించి, నిరుద్యోగ సమస్యల గురించి, జిల్లాలో రాజకీయ పరిస్థితుల గురించి రాజకీయ తీర్మానం ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఈ తీర్మానాన్ని జహీరాబాద్ పార్లమెంట్ ప్రబారి పెద్దోళ్ళ గంగారెడ్డి, ఆదిలాబాద్ జిల్లా ప్రభారీ బద్దంలింగా రెడ్డి బలపరిచారు. టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు సంతలో కూరగాయలు.. దుగ్యాల ప్రదీప్ ఈ సమావేశాన్ని ఉద్దేశించి బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ, టిఆర్ఎస్ పార్టీ రెండు ఒకటే అని అన్నారు. సంతలో కూరగాయల కొన్నట్టు రేవంత్ రెడ్డి టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలను అర్ధరాత్రి పార్టీలో చేర్చుకోవడం సిగ్గుచేటన్నారు. తప్పుడు హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యవర్గ సమావేశంలో పల్లె గంగారెడ్డి, లోక భూపతి రెడ్డి, వెంకట్ రమణి, మల్లికార్జున్ రెడ్డి, పోతన్కార్ లక్ష్మీనారాయణ, న్యాలం రాజు, గద్దె భూమన్న, స్రవంతి రెడ్డి, జి. వి. నర్సింహా రెడ్డి, కంచేటి గంగాధర్, జిల్లా పదాధికారులు, అసెంబ్లీ కన్వీనర్లు, మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (16-07-24)_times of varha main (13-2).qxd 7/16/2024 6:25 AM Page 4



## బాలికల విద్య వారి భవితకు భద్రత



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

బాలికల విద్య వారి భవిష్యత్ కు భద్రత కల్పిస్తుందని ఏఫర్ట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయ్ కుమార్ అన్నారు, సోమవారం మండల పరిధిలోని ముష్టికుంట్ల రైతు వేదికలో ఏర్పాటు చేసిన "పూరీ పధాయి దేశ్ కి భలాయి" కార్యక్రమంలో అయన పాల్గొన్నారు ఈ కార్యక్రమాన్ని ఎఫెర్ట్ సంస్థ ఆధ్వర్యంలో సెంటర్ ఇంచార్జ్ శ్రావణి, కమ్యూనిటీ ఆర్గనైజర్ అరుణకుమారి నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అరుణకుమారి మాట్లాడుతూ బడి ఈడు బాలికల విద్య ఈ దేశ అభివృద్ధికి దోహద పడుతుందన్నారు బాలికల విద్య పట్ల సామాజిక వైఖరిలో మార్పు కోసం దేశవ్యాప్తంగా నిర్వహించే ఏడు వారాల అవగాహన కార్యక్రమంలో బాలికల విద్య పై మీటింగ్ ల ద్వారా సామజిక చైతన్యం కలిగిస్తున్నామన్నారు ,ప్రాజెక్టు డైరెక్టర్ విజయకుమార్ మాట్లాడుతూ భారతదేశంలో చిన్నారులందరికీ 14 సంవత్సరాల వయసు వరకు సార్వత్రిక విద్యను అందించడానికి ఉద్దేశించిన ఉచిత నిర్బంధ విద్యాహక్కు చట్టం అమల్లోకి వచ్చిన సందర్భంగా బడి మానేసిన పిల్లల్ని పాఠశాలలోనికి లేదా కళాశాలకు తీసుకురావడం సామాజిక భాద్యతగా భావిస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు డైరెక్టర్ విజయ కుమార్, కోఆర్డినేటర్ సురేష్,కమ్యూనిటీ ఆర్గనైజర్ అరుణకుమారి, సెంటర్ ఇన్చార్జి శ్రావణి, టి మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడిల సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేల ఇళ్ల ముందు ధర్నా

**సమస్యలపై అసెంబ్లీలో లేవనెత్తుతానని అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ హామీ**

**రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలను తక్షణమే నెరవేర్చాలి**

**సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్**

**అంగన్వాడీల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి తగదు**







టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

అంగన్వాడి ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేల ఇళ్ళ ముందు సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఇందులో భాగంగా నిజామాబాద్ గాంధీ చౌక్ నుంచి అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ ఇంటి వరకు ర్యాలీగా వెళ్లి ఇంటి ముందు ధర్నా నిర్వహించారు. నినాదాలతో హోరెత్తించ డంతో అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ వచ్చి వినతి పత్రం తీసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సిఐటియు ఆధ్వర్యంలో జరుగుతున్న అంగన్వాడీల ధర్నా నిరంతరం సమస్యల పైన సిఐటియు పోరాడుతుందన్నారు. అంగన్వాడి సమస్యల పైన జూలై 24 నుంచి జరుగుతున్న అసెంబ్లీలో నేను లేవనెత్తుతాను హామీ ఇచ్చారు. అవసరమైతే అసెంబ్లీ ముందు మీ సమస్యలపై ధర్నా చేస్తాను అని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనంతరం ధర్నాను ఉద్దేశించి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్,మాట్లాడుతూ అంగన్వాడి ఉద్యోగులను 65 సంవత్సరాల పూర్తయిన వారికి అతి తక్కువ రిటైర్మెంట్ బెనిఫిట్ ఇస్తూ ఇంటికి పంపుతూ ఇచ్చిన జీవో 10ని వెంటనే రద్దు చేయాలని సి ఐ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్ డిమాండ్ చేశారు చేశారు. యూనియన్ జిల్లా కార్యదర్శి పి. స్వర్ణ మాట్లాడుతూ అంగన్వాడి ఉద్యోగుల సమస్యలతో పాటు రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలని,2023 సెప్టెంబర్ 11 నుండి అక్టోబర్ 4 వరకు రాష్ట్రంలో 24 రోజులు నిరువధిక సమ్మె చేయడం జరిగిందని అన్నారు. ఆ సమ్మె సందర్భంగా గత టీఆర్ఎస్ ప్రభుత్వం అంగన్వాడీ టీచర్లకు రెండు లక్షలు హెల్పర్లకు లక్ష రూపాయలు రిటైర్మెంట్ బెనిఫిట్ పెంచుతామని,పెన్షన్ విఆర్ఎస్ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చిందని అన్నారు. అనంతరం రాష్ట్రంలో ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఐసిడిఎస్ మంత్రి సీతక్కకు, ఉన్నతాధికారులకు పలుమార్లు దృష్టికి తీసుకురావడం జరిగిందని అన్నారు. గత ప్రభుత్వం జీవో 10 ఇచ్చి తక్కువ బెనిఫిట్ తో బలవంతంగా రిటైర్మెంట్ చేస్తుంటే వ్యతిరేకించడం జరిగిందని, దానిని కాంగ్రెస్ ప్రభుత్వం ఏకపక్షంగా టీచర్లు, హెల్పర్ల మనోభావాలను దెబ్బతీసే విధంగా జీవో 10ని అమలు చేయాలని సర్క్యులర్ జారీ చేయడం దుర్మార్గమైన చర్య అని ఆమె అన్నారు. ఈ జీవో అమలు చేయడం వలన రాష్ట్రవ్యాప్తంగా పదివేల మంది అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ తక్కువ బెనిఫిట్ ఇచ్చి అన్యాయంగా తొలగించడానికి వ్యతిరేకిస్తున్నామని అన్నారు. ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు నాయకులు సూర్య కళ, రాజ్యలక్ష్మి, సరిత, జారిన, లలిత, సునీత, సునంద, లక్ష్మీ భాగ్య, వర్ని నాయకురాలు మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్సీ గ్రూప్ 2 గ్రూప్ 3 పరీక్షలను వాయిదా వేస్తూ సీఎం రేవంత్ రెడ్డి క్లారిటీ ఇవ్వాలి

**టి. ఎస్. పి. ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మావురం శ్రీకాంత్ డిమాండ్....**





టైమ్స్ ఆఫ్ వార్త- బాన్సువాడ:

హైదరాబాదులోని సెక్రటేరియట్ ముట్టడికి డీఎస్సీ అభ్యర్థుల నిరుద్యోగుల పిలుపు మేరకు పెద్ద సంఖ్యలో సెక్రటేరియట్ ముట్టడికి కదులుతున్న నిరుద్యోగులు విద్యార్థి సంఘాల కట్టడికి భారీగా పోలీసుల మోహరించడం ఎక్కడి కక్కడ విద్యార్థి సంఘాల నేతలను ముందస్తు అరెస్టు చేయడం సరికాదని, రాష్ట్ర వ్యాప్తంగా కొన్ని రోజుల నుండి నిరు ద్యోగుల నిరసనల న్యాయ ంమైన డిమాండ్లకు మానవతా దృక్పథంతో పోలీస్ డిపార్ట్మెంట్ వారు తమ పూర్తి సహకారం విద్యార్థి సంఘాలకు అందించాలని తెలంగాణ స్టూడెంట్ పరిషత్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మావురం శ్రీకాంత్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెలలో 18 నుంచి ఆగస్టు 5 వరకు నిర్వహించే డీఎస్సీ నియామక పరీక్ష అలాగే ముందటి నెలలో జరగబోయే గ్రూప్ 2. 7,6 తేదీలలో నిర్వహించే పరీక్షకు వేరువేరు సిలబస్ ఉండడం వలన డీఎస్సీ పరీక్ష రాసిన వెంటనే గ్రూప్ 2 పరీక్ష ఉండడం వలన మాకు చాలా ఇబ్బందిగా ఉందంటూ ఇలాంటి పరిస్థితులలో డీఎస్సీ ఎగ్జామ్ వాయిదా వేయాలని,అలాగే గ్రూప్ 2 గ్రూప్ 3 పరీక్షలకు ఒకే రకమైన సిలబస్ ఉండడం వలన ఈ రెండు పరీక్షలను కూడా వాయిదా వేస్తూ టీజీపీఎస్సీ అధికార ప్రకటనతో కనీసం రెండు నెలల కాలాన్ని పొడిగించాలని తెలంగాణ స్టూడెంట్ పరిషత్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మావురం శ్రీకాంత్ రాష్ట్ర ప్రభుత్వాన్ని అలాగే టీజీపీఎస్సీ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ను ఆయన కోరారు.

## ఏజెన్సీ చట్టాల అమలుకు పోరాడితే అక్రమ అరెస్టులా

**- లంబాడి హక్కుల పోరాట సమితి ఆగ్రహం**



చంద్రుగొండ టైమ్స్ అఫ్ వార్త

భారత రాజ్యాంగంలో ఏజెన్సీ ప్రాంతంలో మా హక్కుల కోసం మేం పోరాడుతుంటే అక్రమ అరెస్టు చేసి నిర్బంధిస్తారా అంటూ ప్రభుత్వ తీరు పట్ల లంబాడి హక్కుల పోరాట సమితి నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం హైదరాబాదులో తలపెట్టిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం ముట్టడికి బయలుదేరిన లంబాడి హక్కుల పోరాట సమితి ఇంచార్జ్ గుగులోత్ మోహన్ నాయక్,మండల అధ్యక్షుడు రామ్ దాస్ రాథోడ్,జిల్లా నాయకులు సీతారాం నాయక్ ను చంద్రగుండ పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా లంబాడి హక్కుల పోరాట సమితి ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్చార్జ్ మోహన్ నాయక్ మాట్లాడుతూ.భారత రాజ్యాంగంలో పొందుపరిచిన ఏజెన్సీ చట్టాలను పగడ్బందీగా అమలు చేయాలని ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులు చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రాజకీయ పదవుల్లో రిజర్వేషన్లు ఉంటాయి కానీ,రాజ్యాంగంలో పొందుపరిచిన ఏజెన్సీ చట్టాలపై, మా హక్కులపై, రిజర్వేషన్లపై, మేము పోరాడుతుంటే అట్టి వారిపై అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేయటం హేయమైన చర్యగా అభివర్ణించారు. ఇలాంటి అక్రమ అరెస్టులు ఎన్ని చేసినా మా హక్కుల కోసం లంబాడి హక్కుల పోరాట సమితి నిరంతరం పోరాడుతుందని హెచ్చరించారు.


## వారహి అమ్మవారి దేవి నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే ధన్పాల్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

కోటగల్లి బంగారు మైసమ్మ ఆలయంలో గత తొమ్మిది రోజులుగ వారహి అమ్మ వారి నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభావంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా చివరి రోజు వారహి అమ్మ వారి అభిషేకం, అర్చన, హారతి, పూర్ణాహుతి కార్యక్రమన్ని అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా చేతుల మీదగా జరిపించారు. ఈ సందర్భంగా ధన్పాల్ మాట్లాడుతు ఆషాడ మాసంలో కోటగల్లీ లోని వారహి అమ్మ వారి నావరాత్రి ఉత్సావాలు నిర్వహిస్తున్న చింతకాయల రాజేందర్, కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలుపుతు అమ్మ వారి ఆశీర్వాదం ఇందూరు నగర ప్రజలందరి పై ఉండాలని,ప్రజలందరు సుఖ సంతోషాలతో.. అష్టఐశ్వర్యాలతో.ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మ వారికీ మొక్కులు చెల్లించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు అంతరెడ్డి దేవేందర్, ఆలయ కమిటీ కన్వీనర్ ధర్మాపురి, కార్తీక్, హరీష్ రెడ్డి, సుగంధం హరీష్, భాస్కర్, సతీష్, ఆనంద్, రాకేష్, భక్తులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు నుసన్మానించిన పోతంగల్ మండల కాంగ్రెస్ నాయకులు





టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

తెలంగాణ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాల్ రాజ్ ని, సోమవారం పోతంగల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పుప్పాల శంకర్ మర్యాద పూర్వకంగా వారి నివాసం లో కలిసి శాలువా తో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో పోతంగల్ మండలంలోని వివిధ గ్రామాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, అభిమానులు, తదితరులు, పాల్గొనడం జరిగింది.

# శ్రీ చైతన్య టెక్నో పాఠశాల గుర్తింపు రద్దు చేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని గోదావరి రోడ్ లో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న శ్రీ చైతన్య టెక్నో పాఠశాల గుర్తింపు వెంటనే రద్దు చేయాలని ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షుడు, ఎన్ఎస్యూఐ జిల్లా మాజీ అధ్యక్షుడు, జాతీయ బిసి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు రాంశెట్టి నరేందర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ యాదయ్య కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ, మంచిర్యాల పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో పాఠశాల యాజమాన్యం విద్యార్థులను, వారి తల్లిదండ్రులను అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తుందని ఆరోపించారు. ప్రభుత్వ నిబంధనలను పట్టించుకోకుండా, రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ఎన్సీఆర్టీ సిలబస్ బోధించాల్సిన పాఠశాల యజమాన్యం తమ సొంత సిలబస్ అయిన టెక్నో, సి బ్యాచ్, ఐపీఎల్ తదితర వివిధ రకాల పేర్లతో సొంత సిలబస్ ను విద్యార్థులపై రుద్దుతున్నారని విమర్శించారు. అదేవిధంగా ఆ సిలబస్ కు సంబంధించిన పుస్తకాలనే కొనాలంటూ విద్యార్థులను, వారి తల్లిదండ్రులు తీవ్రమైన ఒత్తిడికి గురి చేస్తున్నారని ఆరోపించారు. ఇది ఏమిటని ప్రశ్నించిన విద్యార్థుల తల్లిదండ్రులను ఇష్టమైతే పాఠశాలలో చదువుకొండి, లేకపోతే టిసి తీసుకొని వెళ్ళిపోండి అని, ప్రభుత్వ నిబంధనలు ఇక్కడ ఉండవని, శ్రీ చైతన్య సొంత నిబంధనలే ఎక్కడ ఉంటాయంటూ పాఠశాల ప్రిన్సిపల్ విద్యార్థులను, తల్లిదండ్రులను బెదిరింపులకు పాల్పడటం శోచనీయమని తెలిపారు. కొంతమంది బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా తమ సీనియర్ల నుండి పాత పుస్తకాలు తీసుకొని చదువుకుంటుంటే, కొత్త పుస్తకాలనే కొనాలంటూ వారిని తీవ్రస్థాయిలో బెదిరిస్తూ, అనేక రకాలుగా మానసిక, శారీరక ఒత్తిడి లకు పాఠశాల ప్రిన్సిపాల్ గురిచేస్తున్నాడని ఆరోపించారు. గత శుక్రవారం ఇద్దరు విద్యార్థులు పాత పుస్తకాలు చదువుతున్నారనే నెపంతో వారిని పాఠశాల ప్రిన్సిపాల్ మెడ పట్టుకుని బయటికి గెంటి వేయడం





హేయమైన చర్యగా ఆయన అభివర్ణించారు. వారిలో ఒక విద్యార్థికి ప్రిన్సిపాల్ చేతి గోర్లు మెడపై గుచ్చుకొని, గాయాలపాలై, అస్వస్థతకు గురయ్యాడని తెలిపారు. వీధి రౌడీల వ్యవహరిస్తూ, విద్యార్థులను, వారి తల్లిదండ్రులను బెదిరిస్తూ, అనేక రకాలుగా వారిని ఒత్తిడికి గురిచేస్తున్న శ్రీ చైతన్య టెక్నో పాఠశాల యాజమాన్యంపై, పాఠశాల ప్రిన్సిపాల్ పై బాలల హక్కుల పరిరక్షణ కింద కఠినమైన చర్యలు తీసుకొని, పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో బి సతీష్ కుమార్, కే శ్రావణ్ కుమార్, ఎం కిషోర్, కే రాజు, సిహెచ్ శ్రీనివాస్, ఎం మహేందర్, డి సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## బూత్ స్థాయి కార్యకర్తలకు అండగా అర్వింద్ ధర్మపురి

**బూత్ స్థాయి కార్యకర్తల కుటుంబాలకు రూ.8.80 లక్షల చెక్కుల పంపిణీ**

టైమ్స్ ఆఫ్ వార్త నిజామాబాద్ సిటీ





నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ భారతీయ జనతా పార్టీ కార్యకర్తల కుటుంబాలకు మరోసారి అండగా నిలిచారు. నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు అర్వింద్ ధర్మపురి ఆధ్వర్యంలో నిజామాబాద్ లోని ఎంపీ కార్యాలయంలో అర్వింద్ ధర్మపురి కార్పస్ ఫండ్ - బూత్ స్థాయి కార్యకర్తల సంక్షేమ నిధి ద్వారా పార్లమెంట్ పరిధిలోని వివిధ నియోజకవర్గాలకు చెందిన 21 బూత్ స్థాయి కార్యకర్తల కుటుంబాలకు రూ.8.80 లక్షల చెక్కులను అందజేశారు. 2021 సెప్టెంబర్ 17వ తేదీన నిర్మల్ సభలో కేంద్ర మంత్రి అమిత్ షా చేతుల మీదుగా అర్వింద్ ధర్మపురి కార్పస్ ఫండ్ - బూత్ స్థాయి కార్యకర్తల సంక్షేమ నిధిని ప్రారంభించిన సంగతి తెలిసిందే. దీని ద్వారా ఎంపీ అర్వింద్ ఇప్పటి వరకు 186 మంది బూత్ స్థాయి కార్యకర్తల కుటుంబాలకు సహాయం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ అర్వింద్ మాట్లాడుతూ కార్యకర్తలకు అన్నివేళలా అండగా ఉంటానన్నారు. కార్యకర్తలను ఆపదలో ఆదుకోవడం అదృష్టంగా భావిస్తానన్నారు. ఫౌండేషన్ ద్వారా భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు, నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా పలు బాధిత కుటుంబాల కుటుంబ సభ్యులు ఎంపీకి ధన్యవాదాలు తెలిపారు.

## రుణమాఫీ మార్గదర్శకాలు విడుదల

(మొదటి పేజీ తరువాయి)..

లేదా బ్యాంకు బ్రాంచికివిడుదల చేస్తారు. ఆ బ్యాంకు వారు రుణమాఫీ మొత్తాన్ని పీఏసీఎస్లో ఉన్న రైతు ఖాతాలో జమ చేస్తారు.

ప్రతి రైతు కుటుంబానికి 09.12.2023 తేదీ నాటికి ఉన్న రుణ మొత్తం ఆధారంగా ఆరోహణ క్రమంలో రుణమాఫీ మొత్తాన్ని జమ చేయాలి.

ప్రతి రైతు కుటుంబానికి 09.12.2023 నాటికి కలిగి ఉన్న మొత్తం రుణం కానీ లేక రూ. 2 లక్షల వరకు ఏది తక్కువ అయితే ఆ మొత్తాన్ని ఆ రైతు కుటుంబం పొందే అర్హత ఉంటుంది.

ఏ కుటుంబానికి అయితే రూ. 2 లక్షలకు మించిన రుణం ఉంటుందో, ఆ రైతులు రూ. 2 లక్షలకు పైబడి ఉన్న రుణాన్ని మొదట బ్యాంకులకు చెల్లించాలి. ఆ తర్వాత అర్హత గల రూ. 2 లక్షల మొత్తాన్ని రైతు కుటుంబీకుల రుణ ఖాతాలకు బదిలీ చేస్తారు.

రూ. 2 లక్షల కంటే ఎక్కువ రుణం ఉన్న పరిస్థితుల్లో కుటుంబంలో రుణం తీసుకున్న మహిళల రుణాన్ని మొదట మాఫీ చేస్తారు. మిగులు మొత్తాన్ని దామాషా పద్ధతిలో కుటుంబంలో పురుషుల పేరు మీద తీసుకున్న రుణాలను మాఫీ చేస్తారు.

వీరికి వర్తించదు

1) స్వయం సహాయక బృందాలు, తాకట్టు, ఉమ్మడిగా తీసుకున్న రుణాలు, కౌలు రైతుల కార్డులపై అప్పుల బకాయిలు ఈ పథకం పరిధిలోకి రావు.

2).పునర్వ్యవస్థీకరించిన లేదా రీ-షెడ్యూల్ చేసిన రుణాలకు మాఫీ వర్తించదు.

-.కంపెనీలు, ఫర్మ్ వంటి సంస్థలకు ఇచ్చిన రుణాలను పరిగణనలోకి తీసుకోరు.

-.కేంద్రం అమలు చేస్తున్న పీఎం కిసాన్ మినహాయింపులను రాష్ట్ర ప్రభుత్వం వద్దనున్న డేటా మేరకు పారదర్శకంగా అమలు చేయనున్నారు.

వ్యవసాయ శాఖకు బాధ్యతలు అప్పగింత

వ్యవసాయశాఖ కమిషనర్, సంచాలకులు (డీఓఏ) పంట రుణమాఫీ 2024 పథకాన్ని అమలు చేస్తారు. హైదరాబాద్లో గల నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ (ఎన్ఐసీ) ఈ పథకానికి భాగస్వామిగా ఉంటుంది. వ్యవసాయశాఖ సంచాలకులు, ఎస్బీఐ కలిసి ఐటీ పోర్టల్ నిర్వహిస్తారు. ఆ పోర్టల్లో ప్రతి రైతు కుటుంబానికి సంబంధించిన లోన్ అకౌంట్ డేటా సేకరణ, డేటా వాలిడేషన్, అర్హత మొత్తాన్ని నిర్ణయించడానికి సౌకర్యం ఉంటుంది. ఐటీ పోర్టల్ ఆర్థికశాఖ నిర్వహించే ఐఎఫ్ఎంఐఎస్ పోర్టల్కి బిల్లులు సమర్పించడంతో పాటు పథకానికి సంబంధించిన భాగస్వాములతో సమాచారం పంచుకుంటుంది. రైతులు ఇచ్చే ఫిర్యాదుల పరిష్కారానికి అందులో ప్రత్యేకమైన మాడ్యూల్స్ ఉంటాయి. రుణ మాఫీకి సంబంధించి వచ్చిన ఫిర్యాదులను 30 రోజుల్లో పరిష్కరిస్తారు.

TIMES OF VARTHA (16-07-24)_times of varha main (13-2).qxd 7/16/2024 6:25 AM Page 5



## డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని రాస్తారోకో

**- రాస్తారోకోతో ట్రాఫిక్ అంతరాయం**

**- ఎస్సై హామీతో రాస్తారోకో విరమించిన గ్రామస్తులు**



చంద్రుగొండ టైమ్స్ అఫ్ వార్త

చంద్రుగొండ ప్రధాన సెంటర్ నుంచి జూలూరుపాడు వెళ్లే రహదారిలో డ్రైనేజీ నిర్మాణం వెంటనే చేపట్టాలని గ్రామస్తులు ఆర్ అండ్ బి రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. దీంతో రోడ్డుకి ఇరువైపులా భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. విషయం తెలుసుకున్న సబ్ ఇన్స్ స్పెక్టర్ జి స్వప్న సంఘటన స్థలానికి చేరుకుని నిరసనకారులతో మాట్లాడి రాస్తారోకోను విరివింపజేశారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.ఎన్నో ఏళ్లుగా డ్రైనేజీ లేక మురుగనీరు రోడ్లపై ఉండటంతో దోమలు వృద్ధి చెంది అనారోగ్యాల పాలవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.డ్రైనేజీ ఎన్ని అడుగుల్లో నిర్మిస్తారో మాకు సంబంధం లేదు మెజారిటీ గ్రామస్తులు నిర్ణయం మేరకు డ్రైనేజీ నిర్మించి తీరాలన్నారు.ఇదే విషయంపై గ్రామస్తులు ఆర్ అండ్ బి డిఈ తో చరవానిలో మాట్లాడగా.20 రోజుల్లో పనులు ప్రారంభిస్తామని తెలిపారు.. ఈ రాస్తారోకో కు కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దతు తెలిపి రాస్తారోకోలో పాల్గొన్నారు.

## బోధన్ కు రైళ్లను పునరుద్ధరించాలి...



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణానికి రైళ్లను పునరుద్ధరించాలని ఏఐఎంఐఎం నాయకులు రైల్వే అధికారికి వినతిపత్రం అందజేశారు. సోమవారం బోధన్ పట్టణంలోని రాకాసిపేట్ రైల్వే స్టేషన్ ను రైల్వే అధికారి సందర్శించారు. స్టేషన్ పరిసరాల ప్రాంతాలను తనిఖీ చేపట్టి సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంఐఎం నాయకులు ఉమర్ అహ్మద్ రైల్వే అధికారిని మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోధన్ కు రద్దయిన మహబూబ్ నగర్, కరీంనగర్ రైళ్లను పునరుద్ధరించాలని, రాయలసీమ ఎక్స్ప్రెస్ బోధన్ నుండి ప్రారంభించాలని, రైల్వే గేట్ సమీపంలో రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టి ట్రాఫిక్ సమస్యను తీర్చాలని వినతిలో ఆయన కోరారు.

## వన మహోత్సవంలో జిల్లా ప్రజలు భాగస్వామ్యం కావాలి

**జిల్లా లో 34 లక్షల మొక్కలు నటడమే లక్ష్యం**

**ఇంటింటికి మొక్కల పంపిణీ చేయాలి**

**భవిష్యత్ తరాల కోసం చెట్లనూ నాటాలి రక్షించాలి**

**సమీకృత కలెక్టర్ కార్యాలయ వన మహోత్సవ కార్యక్రమంలో**

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

స్థానిక కలెక్టర్ కార్యాలయంలో సోమవారం వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మొక్కలు నాటారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ వన మహోత్సవంలో మెదక్ జిల్లా ప్రజలు భాగస్వామ్యం కావాలన్నారు.జిల్లాలో 34 లక్షల మొక్కలు నాటేలా లక్ష్యంగా పెట్టుకున్నామని అందులో 15 లక్షల మొక్కలు నాటారని మిగిలిన మొక్కలు నాటే కార్యక్రమం కూడా కొనసాగుతుందన్నారు.ఆవెన్యూ ప్లాంటేషన్ లో భాగంగా రోడ్డుకు ఇరువైపులా,ఇరిగేషన్ స్థలాలలో,చెరువులు,నదులలో,అటవీ భూములలో మొక్కలు నాటడానికి అనువైన స్థలాలు గుర్తించి మొక్కలు నాటే కార్యక్రమం కొనసాగిస్తున్నామన్నారు.చెట్లను నాటడమే కాకుండా,వాటిని పరిరక్షించే బాధ్యత కూడా తీసుకోవాలన్నారు.భవిష్యత్ తరాల చెట్లనాటి వాటిని పరిరక్షిస్తే ప్రకృతిని పరిరక్షించినట్లుగా ఆయన పేర్కొన్నారు.మన మహోత్సవ కార్యక్రమంలో జిల్లా ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొనాలాన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు,జెడ్పి సీఈఓ ఎల్లయ్య, జిల్లా అటవీ అధికారి రవికుమార్,డిఆర్డిఏ శ్రీనివాసరావు,అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## బోనాల్లో ప్రొటోకాల్ రగడ

(మొదటి పేజీ తరువాయి)..

కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమప్పుడు ఓడిపోయిన ఎమ్మెల్యే అభ్యర్థులతో తులం బంగారం పంపిస్తే హర్షిస్తామని అన్నారు. ఏ ప్రభుత్వ కార్యక్రమానికి వెళ్లినా ప్రొటోకాల్ సమస్య తలెత్తుతోందని, ఈ విషయంలో స్పీకర్ కలగ జేసుకొని సమస్యను పరిష్కరించాలని కోరారు. కాంగ్రెస్ పాలనలో వ్యవస్థలన్నీ అస్తవ్యస్తమయ్యాయని విమర్శించారు. అనంతరం ప్రభుత్వ సలహాదారు వేణుగోపాల్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యేను స్టేజీపై కూర్చోవాలని కోరినా కూర్చోలేదని అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో బీఆర్ఎస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి అరవింద్ శర్మ, డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్, కొండల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, సాజిద్, బేర బాలకిషన్, మహేందర్ యాదవ్, బండి మధు సుధన్ రావు తదిత రులు పాల్గొన్నారు.ఓ వైపు నిరసన కొనసాగు తుండగా నే.. దేవాదాయశాఖ అధికారులు 34 చెక్కులను మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, బడంగ్‌పేట్ మేయర్ పారిజాత, చల్లా నరసింహారెడ్డి, పాల్గొన్నారు.

# దండి వెంకటే పై వేసిన కేసును ఉపసంహరించుకోవాలి

**హైదరాబాద్ లో రాష్ట్ర డిజిపికి వినతిపత్రం అందజేసిన**

**బిఎల్ఎఫ్ రాష్ట్ర చైర్మన్ నల్ల సూర్యప్రకాష్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



బహుజన లెఫ్ట్ ఫ్రంట్ బిఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ దండి వెంకట్ పై నిజామాబాద్ నగరంలోని మూడవ టౌన్ పోలీస్ స్టేషన్లో నమోదు చేసిన కేసును ఉపసంహరించుకోవాలని బిఎల్ఎఫ్ రాష్ట్ర చైర్మన్ నల్ల సూర్యప్రకాష్ అన్నారు.హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో బిఎల్ఎఫ్ రాష్ట్ర చైర్మన్ నల్లా సూర్యప్రకాష్ మాట్లాడుతూ.. బహుజన లెఫ్ట్ పార్టీ- బిఎల్ పి తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా,బహుజన లెఫ్ట్ ఫ్రంట్ బిఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ గా పనిచేస్తున్న దండి వెంకట్ గత 37 సంవత్సరాలుగా బహుజన శ్రామిక ప్రజలకు చట్టబద్ధంగా రాజ్యాంగం కల్పించిన హక్కుల కోసం ఉద్యమిస్తున్నారన్నారు. జూన్ 27న నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మూడవ పోలీస్ స్టేషన్ పరిధిలోని సుభాష్ నగర్ లోగల బిఎల్ఎఫ్ జిల్లా కార్యాలయంకు కొద్ది దూరంలోగల టైలర్ వృత్తి చేసే లంకె లక్ష్మి అనే మహిళా తమ కుటుంబ సమస్య ఉందని మీరు ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తారని మీకు చెప్పుకోవాలని మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం 6-45 నిమిషాల వరకు ఫోన్ చేస్తే దండి వెంకట్ తోపాటు ఆయన భార్య బహుజన లెఫ్ట్ మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలైన సబ్బని లత వెల్లడం జరిగిందన్నారు.దండి వెంకట్ పది నిమిషాలు ముందు ఆయన భార్య సబ్బని లత ఐదు నిమిషాలు ఆలస్యంగా వెల్లడం జరిగిందని,అక్కడ వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు మూడవ పోలీస్ స్టేషన్ ఎస్ఐ, వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సిఐ లు దండి వెంకట్ భార్య సబ్బని లత, అయన కొడుకు, పార్టీ కార్యకర్తల ముందే అరెస్టు చేసి ఐపిసి క్రైం నెంబర్ 174 / 2024 370(2)3, 4 సెక్షన్ లు నమోదు సేసి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ బేయిల్ ఇచ్చారన్నారు. ఈ విషయాన్ని హైకోర్టు దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, హైకోర్టు సెక్షన్ 3, 4 లను తొలగించడం జరిగిందని,దండి వెంకట్ లాంటి వ్యక్తి అత్యంత సామాన్య (బిసి ఎ) వడ్డెర కుటుంబంలో పుట్టి సామాజిక న్యాయం కోసం చట్టబద్ధ కార్యకలాపాలు నిర్వహిస్తున్న వారిపై ఇలాంటి అనైతిక చర్యలకు పాల్పడినట్లు కేసులు నమోదు చేయడం ప్రజా ఉద్యమాలకు అత్యంత శోచనీయంగా బహుజన లెఫ్ట్ ఫ్రంట్ బిఎల్ఎఫ్ రాష్ట్ర కమిటి భావిస్తున్నదన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అన్ని రాజకీయ పార్టీల నాయకులు కొన్ని సందర్భాల్లో ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు నేరుగా వారి ఇండ్ల వద్దకే వెళ్లాల్సి ఉంటుందన్నారు. అక్కడ వారు చేసే వృత్తి వివరాలను తెలుసుకునే అవకాశం ఏ రాజకీయ పార్టీ నాయకులకు ఉండదని తెలిపారు. కావున సుదీర్ఘ ప్రజా ఉద్యమ జీవితంలో ఉన్నత భావాలతో 37 సంవత్సరాల ప్రజా ఉద్యమ జీవితం కొనసాగిస్తున్న దండి వెంకట్ లాంటి ప్రజా కవి,రచయిత సామాజిక ఉద్యమకారుడిపై నమోదు చేసిన కేసును ఎత్తివేయాలని బహుజన లెఫ్ట్ ఫ్రంట్ బిఎల్ఎఫ్ రాష్ట్ర కమిటి తరపున విజ్ఞప్తి చేస్తున్నమని కోరారు.ఈ కార్యక్రమంలో గాదగోని రవి ఎంసిపిఐయు రాష్ట్ర కార్యదర్శి,నూనె వెంకటస్వామి రాష్ట్ర కన్వీనర్ బిఎల్ఎఫ్ కె. పర్వతాలు బిఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్, మారోజు సునీల్ కుమార్,బహుజన లెఫ్ట్ మహిళా సంఘం రాష్ట్ర కన్వీనర్ సబ్బని లత, బిఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ దండి వెంకట్ పాల్గొన్నారు.

## ఆర్ ఆర్ ఆర్ భూ పరిహారం విషయంలో చర్యలు తీసుకుంటాం

**నర్సాపూర్ మండలం రెడ్డిపల్లి రైతులతో సమావేశం లో**

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్





స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గంలోని నర్సాపూర్ మండలం రెడ్డిపల్లి గ్రామం రైతులతో సమావేశం నిర్వహించారు.రెడ్డి పల్లి , గ్రామ వ్యవసాయ భూమి అర్ అర్ అర్ లో పోతుందని దాని వల్ల గ్రామాల ప్రజలకు తీవ్ర నష్టం కలుగుతుందని , అర్ అర్ అర్ యొక్క అలైన్మెంట్ మార్చాలని , పరిహారం పెంచాలని గ్రామ రైతులు కలెక్టర్ రాహుల్ రాజ్ దృష్టికి తీసుకెళ్లారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ రెడ్డిపల్లి, సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని అన్నారు. అలైన్మెంట్ మార్చడం వీలు కాదని అయినప్పటికీ ప్రభుత్వం దృష్టికి విషయం తీసుకెళ్తానని , పరిహారం పెంపు విషయంలో అందరికీ న్యాయం జరిగేలా చూస్తామని తెలిపారు.రైతులందరూ సమన్వయంతో ఉండాలన్నారు. పరిహారం పెంపు విషయంలో ప్రభుత్వంతో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి, ఆవుల రాజి రెడ్డి, ఆంజనేయులు గౌడ్, సత్యనారాయణ గౌడ్ , మహేష్ గౌడ్, సత్యనారాయణ, నిరంజన్, నగేష్ గౌడ్, ప్రసాద్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బారాస నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన కార్మిక సంఘం నాయకుడు మల్లికార్జున్ అప్ప..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ మండల లైట్ మోటర్ వెహికల్ అసోసియేషన్ అధ్యక్షుడు బారాస కార్మిక సంఘం నాయకుడు మల్లికార్జున్ అప్ప సోమవారం డిసిసిబి మాజీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో బారాస నుండి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. నూతనంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాధా రం గా ఆహ్వాన పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం బాన్సువాడ నియోజకవర్గం అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న మహా నాయకుడు పోచారం శ్రీనివాస్ రెడ్డి వెంబటే తాము ఎల్లవేళలా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, తదితరులు, పాల్గొన్నారు.

## మెదక్ నియోజకవర్గ కేంద్రంలో బిజెపి పార్టీ కార్యకర్తల సమావేశం

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న బిజెపి పార్టీ ఇన్చార్జ్ పంజాబీ విజయ్ కుమార్**



టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

మెదక్ నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ ఇంచార్జ్ పంజ.విజయ్ కుమార్ గారు బిజెపి రామాయంపేట పట్టణ మరియు మండల కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో పార్టీ గ్రామస్థాయిలో బలోపేతం చేయాలని స్థానిక సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని, ప్రభుత్వం ఇచ్చిన అమలు కాని హామీలను ఇచ్చి ఏ విధంగా ప్రజలను మోసం చేస్తుందో కార్యకర్తలు ప్రజలకు వివరించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు బానప్ప గారి దయానంద రెడ్డి. బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందించాలి






**మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

సోమవారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్ లో ఆర్టీసీ, విద్య, డి ఆర్ డి ఓ, ఆరోగ్య, పంచాయతీ, వ్యవసాయ, పౌరసరఫర, అటవీశాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలో వివిధ శాఖల పనితీరును శాఖల వారిగా అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతు ఆర్టీసీలో ప్రయాణికుల సౌకర్యాలను, బస్సు డిపోలలో పరిశుభ్ర కార్యక్రమాలను,ఉచిత బస్సు ప్రయాణం వల్ల ఎంతమంది మహిళలకు లబ్ధి చేకూరిందో అడిగి తెలుసుకున్నారు. డిఆర్డిఓ అధికారులను మహిళలకు స్వయం సహాయక గ్రూపులకు అందించే సహాయ కార్యక్రమాల గురించి తెలుసుకున్నారు. విద్యాశాఖ పై మాట్లాడుతూ జిల్లాలో పాఠశాల పున: ప్రారంభం తర్వాత విద్యార్థుల హాజరు మధ్యాహ్న భోజనము పుస్తకాల పంపిణీ ఏకరూపదస్తుల పంపిణీ వాటి వివరాలను పూర్తిగా అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యశాఖ పై జిల్లాలో డెంగ్యూ, మలేరియా వ్యాపించకుండా తీసుకుంటున్న చర్యలపై ఆరా తీశారు. పంచాయతీ శాఖపై గ్రామస్థాయిలో పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమాలు, త్రాగునీరు కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ శాఖను జిల్లాలో వ్యవసాయ స్థితిగతులు , వర్ష ప్రభావం, రైతు భరోసా, ఎరువులు, విత్తనాలు, విద్యుత్తు ఇలాంటి వివరాలను తెలుసుకున్నారు. పౌర శాఖ అధికారులను రేషన్ బియ్యం, గ్యాస్ సరఫరాల పై ఆరా తీశారు. అటవీ శాఖ అధికారులతో జిల్లాలో నాటే మొక్కల లక్ష్యాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ శ్రీనివాసరావు విద్యాశాఖ అధికారి రాధా కిషన్, వ్యవసాయ అధికారి గోవిందు, జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావు, అటవీ అధికారి రవికుమార్, పంచాయతి అధికారి యాదయ్య, ఆర్టీసీ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (16-07-24)_times of varha main (13-2).qxd 7/16/2024 6:25 AM Page 6

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
16-07-2024


# యువతరం కేంద్రీకృత దృష్టి సమాజ సమస్య పరిష్కార దిశ ప్రణాళిక ఆచరణ నాయకత్వానికి మార్గదర్శనం

## తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి





**టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:**

జె.ఎన్.టి.యూ హైదరాబాద్ లో ఈనెల 13న ఆడపిల్లల రక్షణ,స్పై కెమెరాల దుర్వినియోగం, డ్రగ్స్ వాడకం, రహదారి భద్రతల వంటి నాలుగు అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. భారతదేశంలో ప్రప్రదమంగా ఈ నాలుగు అంశాల సమస్యల పరిష్కారానికి కమ్యూనిటీ పోలీసింగ్ ఎన్ఎస్ఎస్ భాగస్వామ్యం ఆవశ్యకత ప్రణాళిక సిద్ధం చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులమీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ తాను మారుమూల గ్రామంలో పుట్టి ప్రభుత్వ బడుల్లో కళాశాలలో విద్యను అభ్యసించానన, నగర కాన్వెంట్ లలో విదేశీ విశ్వ విద్యాలయాల్లో తాను చదువుకోలేదని, విద్యపై దృష్టి సారిస్తే విజయం తధ్యమన్నారు. బిల్ గేట్స్, నరేంద్ర మోడీ ఎంత పెద్ద వారి కైనా కాలం రోజుకు 24 గంటలు మాత్రమే అని, ఇందులో ధనికులకు పేదలకు ఎవరికి మినహాయింపు లేదన్నారు. ప్రతి మనిషికి ఎనిమిది గంటలు నిద్ర అవసరమని, మిగతా 16 గంటల కాలాన్ని వృధా చేయకుండా వారికి నచ్చిన వాటిపై దృష్టి సారించి, సమాజంలోని స్థితిగతులపై అవగాహన పెంచుకొని మంచి మార్పుకు పరిష్కార దిశ ప్రణాళిక రూపొందించుకొని నాయకుడిగా ఎదగాలన్నారు. తన ముందు కూర్చున్న విద్యార్థులే రేపటి తరం నాయకులు రేవంత్ రెడ్డిలుగా మారుతారని చమత్కరించారు. తనకు యువతరం మీద అతి విశ్వాసం ఉన్నదని, ముఖ్యమైన నాలుగు అంశాలపై నాతో చర్చించి చక్కటి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి సమాజసేవలో ప్రభుత్వం పోలీస్ వ్యవస్థలో పాటు సమాజంలో యువతరం విద్యార్థి దశలో చేయదగిన కార్యక్రమాల రూపకల్పన ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల రూపంలో పరస్పర అవగాహన మౌలిక అంశాలపై సమస్యలపై సోషల్ పోసింగ్ కమ్యూనిటీ పోలీసింగ్ యొక్క అవసరాన్ని హయ్యర్ ఎడ్యుకేషన్ సెక్రెటరీ బుర్ర వెంకటేశం చక్కగా వివరించడంతో ప్రభుత్వపరంగా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. 300 కళాశాల పరిధిలోని పోలీస్ స్టేషన్ లు 231 కి అనుబంధంగానే పనిచేయడం, ప్రస్తుతం 30 వేల మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొనడం బృహత్తర కార్యక్రమాన్ని అన్నారు. రాష్ట్ర డిజిపి జితేందర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం హైదరాబాద్, రాచకొండ, సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నిర్వహించబడుతుందన్నారు. గర్ల్స్ చైల్డ్ అవేర్నెస్, ఉమెన్ సేఫ్టీ, ట్రాఫిక్ అవేర్నెస్ వంటివన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ గా,రాచకొండ మార్గదర్శక్ గా మొట్టమొదటిసారిగా ఎన్ఎస్ఎస్ మీటింగ్ సీఎం రేవంత్ రెడ్డి తో కార్యక్రమంలో డాక్టర్ జహీదా బేగం పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ విద్యార్థినీ విద్యార్థుల తో క్రిక్కిరిసిన సమావేశ మందిరం ముఖ్య అతిథుల ఉపన్యాసాల ద్వారా నాలుగు ప్రత్యేకలపై చక్కని అవగాహన కల్పించి ఉత్సాహపరిచి ఆత్మవిశ్వాసం నాయకత్వ లక్షణాలు పెంపొందించుకునే మార్గదర్శక నిర్దేశిత మానవసేవే మాధవసేవ అనే మహాత్ముని ఆశయాన్ని నేటి తరానికి చాటి చెప్పిన తీరు అద్భుతం. వాలంటరీ పోలీసింగ్ ఫస్ట్ ట్రైనింగ్ పొందిన మమతను రాచకొండ కోఆర్డినేటర్ గా ఉన్న ఎన్ ఎస్ ఎస్ పిఓ ని కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె జోష్ణ ప్రభ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి శ్రీనివాస్ రెడ్డి, ఐక్యాస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఇంతియాజుద్దీన్ ఫరూక్ కి, కాలేజ్ ఫ్యాకల్టీ స్టాఫ్ అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మంత్రి శ్రీధర్ బాబు, డిజిపి జితేందర్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ హయ్యర్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపాల్ సెక్రటరీ బొర్రా వెంకటేశం,హైదరాబాద్ పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి, హైదరాబాద్ కలెక్టర్ గౌతమ్(ఐఏఎస్), దేవసేన డిసిపి,ధార కవిత, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్స్ డాక్టర్ శోభారాణి,కోఆర్డినేటర్, ఎన్ ఎస్ ఎస్ స్టేట్ అధికారి గీత, ప్రోగ్రాం ఆఫీసర్ ఎట్ట ఉదయశ్రీ, హెవెన్ హోమ్స్ సొసైటీ ఫౌండర్ ప్రెసిడెంట్ సోషల్ ఎంటర్ న్యూ ఇయర్ యాంటీ రెడీ ఉద్యమకారుని వరలక్ష్మి పాల్గొన్నారు.

# నేడే సుద్దాల హనుమంతు పుస్తకావిష్కరణ కార్యక్రమం

**టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:**



తెలంగాణ సాయుధ పోరాటంలో ఒకవైపు గన్ను చేత్తో పట్టుకొని మరోవైపు తన కలంతో సమాజాన్ని మేలుకొలిపిన నైజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడిన సుద్దాల హనుమంతు పుస్తకావిష్కరణ కార్యక్రమం నేడు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సాయంత్రం ఐదు గంటలకు ప్రజానాట్య మండలి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని ప్రజానాట్య మండలి రాష్ట్ర కార్యదర్శి పల్లె నరసింహ తెలిపారు. అబ్దుల్లాపూర్మెట్ మండలం రావి నారాయణరెడ్డి కాలనీ సిపిఐ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ సుద్దాల హనుమంతు రచించిన వీర తెలంగాణ సాంఘిక యక్షగానం కథలోని సన్నివేశాలను ఈ సందర్భంగా ప్రదర్శించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది. నాటి యక్షగాన కళలను కళాకారులను కాపాడుకోవడానికి ఇటువంటి సభలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ప్రజానాట్యమండలి కార్యదర్శి వేణుగోపాల చారి, జిల్లా ఉపాధ్యక్షులు రాము, భాస్కర్, సైదులు, మానస, శేఖర్, మధు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాలు బిడ్డకు సూపర్ పవర్ లాంటిది

## ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ జి. హరికృష్ణ




**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**

అప్పుడే పుట్టిన బిడ్డకు తల్లిపాలు సూపర్ పవర్ లాంటి శక్తిని ఇస్తుందని ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ జి. హరికృష్ణ అన్నారు. స్థానిక చంద్రశేఖర్ కాలనీ లో గల పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ ఆధ్వర్యంలో తల్లి, పిల్లల సంరక్షణ అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు క్లబ్ అధ్యక్షుడు బిరెల్లి విజయరావు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రోటరీ అంతర్జాతీయ సంస్థ ప్రతి సంవత్సరం వారికి ఇచ్చిన 7 లక్ష్యాలలో ఒకటైన తల్లి, పిల్లల సంరక్షణ కార్యక్రమం కూడా ఉందని దీనిలో భాగంగా అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నిజామాబాద్ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ తుకారాం రాథోడ్ హాజరై మాట్లాడుతూ అవగాహన అనేది చాలా ముఖ్యమని అన్నారు. ప్రజలందరూ కూడా నార్మల్ డెలివరీలకు ప్రభుత్వ ఆసుపత్రులను ఉపయోగించుకోవాలని, కార్యక్రమం ఏర్పాటు చేసిన రోటరీ వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమానికి వక్తగా హాజరైన ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ జి. హరికృష్ణ మాట్లాడుతూ తల్లి, పిల్లల ఆరోగ్య సంరక్షణ చాలా ముఖ్యమని, పిల్లలకి తల్లులు ముర్రుపాలను జన్మించిన గంట లోపల ఇవ్వడం చాలా ప్రాముఖ్యత అని, ఆ వచ్చే పాలు ఏవైతే ఉన్నాయో అవి సూపర్ పవర్ వజ్ర సమానమైన రోగ నిరోధక శక్తి పెంపొందించే పాలని, వాటిని ఎప్పుడూ విస్మరించకూడదని సూచించారు. అలాగే ప్రభుత్వ తరపున అందిస్తున్న బాలామృతం కూడా చాలా ప్రాముఖ్యమైనదని, పాశ్చాత సంస్కృతిని విడనాడి మన పురాతన సంస్కృతి అయిన తల్లిపాలు బాలామృతం వగ్గు లాంటివి పిల్లలకు తినిపించాలని తెలిపారు. తదనంతరం ఈ అవగాహన కార్యక్రమానికి హాజరైన అందరికీ పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి గంగారెడ్డి, కోశాధికారి భరత్ పటేల్, సభ్యులు శ్రీకాంత్ జవహర్, తులసీదాస్ పటేల్, ఆకుల అశోక్, జ్ఞాన ప్రకాష్, నర్సింగ్ రావు, డాక్టర్ రాజశ్రీ, సిబ్బంది, ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

# యోహాన్ కుటుంబ సభ్యుల పరామర్శించిన అంకిరెడ్డి కృష్ణారెడ్డి

**టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ**





ఇటీవల అనారోగ్య సమస్యతో బాధపడుతూ మృతి చెందిన యోహాన్ కుటుంబ సభ్యులను జిల్లా మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి పరామర్శించారు. సోమవారం చంద్రుగొండ లోని అంబేద్కర్ నగర్ లోని నందమూరి యోహాన్ ఇంటికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులు పరామర్శి ఓదార్చారు. మీ కుటుంబానికి ఎల్లవేళలా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించి ఆ కుటుంబానికి ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మలపల్లి సురేష్, నన్నక సంపత్, రాయలు రమేష్, ఎస్.కె అన్వర్, బుంగ శీను, పుల్లయ్య, మహనోహర్, వెంకటేశ్వర్లు, రాములు, చిన్నబ్బాయి, బడుగు కృష్ణవేణి, మెకానిక్ చారి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ అధికారులు ప్రజల కోసం పనిచేయాలి

## అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకటేశ్వర్లు

## ప్రజావాణిలో 144 దరఖాస్తులు స్వీకరనా

**టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్**

అధికారులు జవాబీదారుగా విధులు నిర్వహించాలని అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు తెలిపారు సోమవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో ప్రజల నుంచి సంబంధిత జిల్లా అధికారులతో కలిసి దరఖాస్తులు స్వీకరించారు అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడారు.రానున్న ప్రజావాణిలో ఏ శాఖ వద్ద ఎన్ని దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయో తెలుపాలని ఆదేశించారు.ఆయా శాఖలకు వచ్చిన దరఖాస్తులు ధరణి-43,పెన్షన్స్-12 డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కొర-18 ఇతర దరఖాస్తులు.-71 మొత్తం 144 స్వీకరించిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కారం అయ్యే విధంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు ఈ ప్రజావాణిలో.ఆయా శాఖల జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# వనస్థలిపురంలో ఘనంగా స్వాద్ రెస్టారెంట్ మండి హౌస్ ప్రారంభోత్సవం

**టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:**

వనస్థలిపురం డివిజన్ పరిధిలోని వైదేహి నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన స్వాద్ రెస్టారెంట్ మండి హౌస్ ను బి.యన్.రెడ్డి కార్పొరేటర్ మొద్దు.లచ్చిరెడ్డి, మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీ ప్రసన్న రామ్మోహన్ గౌడ్ ముఖ్య అతిథులుగా విచ్చేసి స్వాద్ మండి నిర్వాహకులు వెంకట్ రెడ్డి, శ్రీశైలం,నజీర్ లతో కలిసి సోమవారం ఘనంగా ప్రారంభించారు. వనస్థలిపురం బి.యన్.రెడ్డి నగర పరిసర ప్రాంతాల ప్రజల కోసం మండి బిర్యాని శవర్మ అందరికీ అందుబాటు ధరల్లో రుచికరమైన వంటకాలను అందిస్తుందని, దీంతోపాటు స్వాద్ మినీ థియేటర్ అందుబాటులో ఉంటుందని ఈ అవకాశాన్ని పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.



# పదవి విరమణ చేసిన హోమ్ గార్డు గంగారెడ్డికి ఘనంగా వీడ్కోలు

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్**



నిజామాబాద్ జిల్లా పోలీసు శాఖలో హోమ్ గార్డుగా విధులు నిర్వర్తించి పదవి విరమణ పొందిన సందర్భంగా హోంగార్డు వి. గంగారెడ్డికి పోలీసు శాఖ తరపున ఆయనకు ఘనంగా వీడ్కోలు పలికారు. పదవి విరమణ వీడ్కోలు కార్యాక్రమం పోలీస్ కమిషనర్ క్యాంప్ కార్యాల యంలో జరిగింది. పదవి విరమణ పొందిన గంగారెడ్డికి నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ చేతులమీదుగా శాలువాలతో సత్కరించి జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ పోలీస్ కమీషనర్ కల్మేశ్వర్ సింగెనవార్ మాట్లాడుతూ ఎలాంటి రిమార్కు లేకుండా పదవివిరమణ పొందడం ఎంతో గోప్ప విషయమని ప్రశంసించారు. పోలీసు శాఖలో చేసిన సేవలు ఎంతో ఘననీయమని, పదవి విరమణ అనంతరం మీకు ఎలాంటి అవసరం వచ్చినా మీకు ఎల్లవేళల సహాయపడుతామని, మీ కుటుంభ సభ్యులు అయురారోగ్యాలతో ఉండాలని, మీ పిల్లల భవిష్యత్తు భాగుండాలని ఆకాంక్షించారు. ఈ వీడ్కోలు అదనపు డి.సి.పి ( ఎ.ఆర్ ) శంకర్ నాయక్, రిజర్వు ఇన్స్పెక్టర్ ( హోమ్ గార్డు విభాగం ) హెచ్. సతీష్, హెడ్ కానిస్టేబుల్ గోపాల్, పదవి విరమణ పొందిన గంగారెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# వ్యవసాయంలో రైతు కష్టం విలువ తెలిసిన ఎమ్మెల్యే

## వ్యవసాయ కూలీలతో పనిచేసిన వేళ

**టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి**



తుంగతుర్తి నియోజకవర్గం అడ్డగూడూరు మండల పరిధిలో తుంగతుర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ మందుల సామేలు తన సొంత ఊరిలో ధర్మారం గ్రామంలో తన వ్యవసాయ క్షేత్రంలో నాట్లు వేస్తూ కూలీలతో కలిసి పనిలో నిమగ్నమైన తుంగతుర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ మందుల సామేలు

# కురిసిన భారీ వర్షం.. లోతట్టు ప్రాంతాలు జలమయం

## ఆనందంలో రైతన్నలు...



**టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి**

నిజామాబాద్ జిల్లాలో ఏకధాటి వర్షం కురవడంతో పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. రోడ్లపై మోకాలి లోతు నీరు నిలిచింది. వాహనదారులు, పాదచారులు భారీ వర్షం కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. నగరంతో పాటు జిల్లాలోని పలు ప్రాంతాల్లో, శివారు ప్రాంతాల్లోనూ వర్షం దంచికొట్టింది. సుమారు రెండు గంటల పాటు వర్షం కురవడంతో రోడ్లన్నీ జలమయమై చెరువులను తలపించాయి. వర్షాకాలం ప్రారంభమై నెలరోజులు గడిచినా వర్షాలు కురావకపోవడంతో రైతన్నలు ఆందోళనకు గురయ్యారు.కొన్ని ప్రాంతాల్లో వరినాట్లు సైతం వేయలేదు. వరినాట్లు వేసిన రైతులు ఆందోళనకు లోనయ్యారు. సాగునీరు లేక ఎండిపోయే పరిస్థితి ఏర్పడింది.ఈక్రమంలో సోమవారం కురిసిన భారీ వర్షంతో రైతన్నలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇక తమ పంటలకు డోకా లేదని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రెండు గంటల పాటు కురిసిన భారీ వర్షాలకు చెరువులు, కుంటలోకి భారీగా వరదనీరు చేరుకొంటుందని, బోరు బావుల్లో సైతం నీటిమట్టం పెరుగుతుందని రైతులు పేర్కొంటున్నారు.

# పరామర్శ

## బాల్కొండ నియోజకవర్గం ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి

**టైమ్స్ ఆఫ్ వార్త - మెండోరా**



దూదిగామా మాజీ సర్పంచ్ నాగుల విజయ నరసయ్య నరసయ్య తల్లి నాగుల గంగవ్వ గత రోజుల క్రితం అనారోగ్యంతో మరణించడంతో బి ఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు. ఎమ్మెల్యే తో పాటు మండల ప్రతినిధులు శేఖర్ రెడ్డి మాజీ జడ్పిటిసి గంగాధర్ దూదిగాం మాజీ సర్పంచ్ సుజాత శ్రీనివాస్ ఎంపీటీసీ లక్ష్మీ దేవేందర్ ఉప సర్పంచ్ కుంట శ్రీనివాస్ బాబా అక్తర్ గ్రామ పార్టీ కార్యకర్తలు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## కలెక్టర్ సార్ . .మా వీధికి రండి

### డ్రైనేజీల నిర్మాణం లేక రోడ్లపై నిలుస్తున్న వర్షం నీరు

### రాత్రి వేళలో వీధిలైట్లు వెలుగక ప్రజల కష్టాలు

### పట్టించుకోని అధికారులు

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి



గత కొన్ని సంవత్సరాలుగా చిన్న వర్షానికి వీధిలో డ్రైనేజీ లేకపోవడంతో వర్షపు నీరు నిలిచి, చెరువుగా మారి వీధివాసులకు, వీధి గుండా ప్రయాణించే ప్రజలకు ఇబ్బందులు గురి చేస్తున్న సంఘటన తుంగతుర్తి మండల కేంద్రంలో గాంధీ విగ్రహం వద్ద, మెయిన్ రోడ్డు నుండి పోలీస్ స్టేషన్ వెళ్లే రహదారి, వర్షాకాలంలో బురద మయంగా మారడం వీధివాసులకు ప్రజల కు శాపంగా మారింది. ప్రస్తుతం ప్రత్యేక అధికారుల పాలన సాగుతుండడం, గ్రామ పంచాయతీలో అరకొర నిధులు రావడంతో ప్రజలకు, అధికారులకు మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్టు చందంగా మారింది. దీనికి తోడు గ్రామపంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యంతో కనీసం వీధిలో రెండు స్తంభాలకు వీధి లైట్లు వేయలేని పరిస్థితి దాపురించింది. ఈ మధ్యకాల ంలోనే గ్రామపంచాయతీకి సంత వేలంపాట డబ్బులు కూడా సమకూరినాయి. ఏది ఏమైనా గత కొంతకాలంగా వీధివాసులు, అధికార నిర్లక్ష్యము, నిధుల లేమితో ప్రజల ఇబ్బందులు గుర్తించి తక్షణమే జిల్లా కలెక్టర్, వీధి వాసుల సమస్యలను పరిశీలించి, తక్షణమే నూతన డ్రైనేజీ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ ను వేడుకుంటున్నారు.

## ఆగ్రో చైర్మన్ బాలరాజ్‌కు ర్యాలీతో ఘన స్వాగతం

### అభినందన సభ ఏర్పాటు చేసిన కాంగ్రెస్ శ్రేణులు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



మాజీ శాసన సభాపతి,మాజీ మంత్రి, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన బాన్సువాడ పట్టణంలోని ఎస్ఎంబి ఫంక్షన్‌హాల్‌లో సోమవారం బాన్సువాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన సభ ,బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రాష్ట్ర ఆగ్రోస్ నూతన చైర్మన్ కాసుల బాలరాజు కి అభినందన సభ నిర్వహించారు.ముందుగా కొయ్యగుట్ట అమరవీరుల స్థూపం వద్ద నుండి బాన్సువాడ పట్టణంలోని ప్రధాన రహదారి వరకుకాంగ్రెస్ పార్టీ శ్రేణుల ఆద్వర్యంలో భారీ బైక్, కార్ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన రహదారి కాంగ్రెస్ పార్టీ జెండాలు, ఫ్లెక్సీలతో నిండిపోయింది. కాంగ్రెస్ పార్టీ అనుకూల గీతాల మధ్య, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆనందోత్సవాల నడుమ ర్యాలీ కొనసాగింది. స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో కాసుల బాలరాజు అభిమానులు క్రేన్ తో గజమాలవేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. టపాకాయలు పేల్చి ,స్వీట్లు పంచి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. సభా వేదికపై కాసుల బాలరాజుని మెమొంటో, శాలువాతో సత్కరించిన పోచారం ఈసందర్భంగా బిఆర్‌యస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయిన ప్రజాప్రతినిధులు, నాయకులకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన పోచారం భాస్కర్ రెడ్డి .ఈసందర్భంగా పోచారం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన తమ్ముడు కాసులబాలరాజుకిహృదయపూర్వక శుభాకాంక్షలు.వ్యవసాయ రంగంలో రాష్ట్ర స్థాయిలో కీలకమైన సంస్థకు బాధ్యతలు స్వీకరించారు.నాది 47 సంవత్సరాల రాజకీయ జీవితం. మొదట కాంగ్రెస్ పార్టీలో తరువాత తెలుగుదేశం, బిఆర్ యస్ పార్టీలో వివిధ హోదాలలో పనిచేసాను. రాజకీయ పరిణామాలను దృష్టిలో పెట్టుకుని పార్టీలు మారడం జరిగింది. కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పుడు ఇందిరా కాంగ్రెస్ తరుపున పనిచేశాను. ఇందిరాగాంధీ ని బాన్సువాడ కు తీసుకువచ్చి సభను ఏర్పాటు చేయించాం.నేను యువకునిగా ఉన్నప్పుడు సభలను ఎలా ఏర్పాటు చేయించానో ఇప్పుడు అదేవిధంగా నా కుమారుడు పోచారం భాస్కర్ రెడ్డి సభలు, సమావేశాలను ఏర్పాటు చేయిస్తూ అన్ని చూసుకుంటున్నారు. నా నిర్ణయాన్ని గౌరవించి బారాస పార్టీలో నాతో పాటు పనిచేసిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ కాంగ్రెస్ పార్టీలోకి వచ్చారు.నన్ను పార్టీలోకి ఆహ్వానించిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు హృదయపూర్వక కృతజ్ఞతలు.నా నిర్ణయాన్ని గౌరవించి నాతో పాటుగా బారాస పార్టీ నుండి నడిచి వచ్చిన ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు ధన్యవాదాలు.ఇక ఇప్పుడు పాత లేదు, కొత్త లేదు అందరం కలిసిపోయాం, ఇది అరుదైన సంఘటన. బాన్సువాడ నియోజకవర్గంలో మాత్రమే ఇలాంటి మంచి వాతావరణం ఉన్నది.అందరం కలిసి ఒకే వేదికను పంచుకుంటున్నాం ఇది మంచి పరిణామం.పాత కొత్త సమ్మేళనంతో మంచి ఫలితాలు సాదిద్దాం.మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీలో ఉన్న నాయకులు, కార్యకర్తలకు ఎలాంటి అనుమానాలు అక్కర్లేదు. మీ మనస్సు నొప్పించే పని ఏది జరగదు, జరుగనివ్వను.అందరం కలిసి చర్చించి నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుంది తప్ప వ్యక్తిగతనిర్ణయాలుఉండవు. ఇన్నాళ్ళు కష్టపడి కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన మిమ్మల్ని ఎల్లప్పుడూ గుండెల్లో పెట్టుకుని గౌరవిస్తాను. మీకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని మాట ఇస్తున్నా.మీతో కలిసి పనిచేయడానికి వచ్చాను తప్ప మీ మీద పెత్తనం చేయడానికి కాదు.మీ అందరి సహకారం కావాలి. అందరం కలిసి బాన్సువాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేద్దాం. ప్రతిపక్షాలకు డిపాజిట్ రాకుండా చేద్దాం.నేను, బాలరాజు, భాస్కర్ రెడ్డి మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం.రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో మంచి పనులు జరుగుతున్నాయి. సుపరిపాలన ఉన్నది. రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని బలపరచాలనే నేను కాంగ్రెస్పార్టీలోకివచ్చాను.చిన్న వయస్సు అయినా ధైర్యంగా పనిచేస్తున్నారు. కొన్ని హామీలను అమలు చేయడానికి సమయం పడుతుంది.ఇచ్చిన మాట ప్రకారం ఆగస్టు 15 లోగా రుణమాఫీ పూర్తి చేస్తారు. అప్పుడు విమర్శలు చేస్తున్న వారందరి నోర్లు మూతపడుతాయి. ముఖ్యమంత్రి సారథ్యంలో రాష్ట్రం బాగుపడుతుంది అని తెలిపారు. కాసుల బాలరాజు గత పదిహేను సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి చేస్తున్న సేవలను గుర్తించిన అధిష్టానం ఆయనకు రాష్ట్ర స్థాయి పదవిని ఇచ్చి గౌరవించింది. బాలరాజు ని ఆగ్రోస్ చైర్మన్ గా నియమించినందుకు రాహుల్ గాంధీ కి, మల్లిఖార్జున ఖర్గే కి, రేవంత్ రెడ్డి కి బాన్సువాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ తరుపున కృతజ్ఞతలు. పోచారం శ్రీనివాసరెడ్డి వ్యక్తి కాదు ఒక శక్తి..గత అసెంబ్లీ ఎన్నికల్లో రేవంత్రెడ్డినాయకత్వంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకివచ్చింది.బాన్సువాడ నియోజకవర్గంలో ఆగిపోయిన అభివృద్ధి పనులు ముందుకు సాగాలన్నా, అభివృద్ధి పనులకు అడ్డుపడుతున్న వారిని తొలగించాలనే ఉద్దేశంతో పోచారం కాంగ్రెస్ పార్టీలోకి రావడం జరిగింది.పోచారం పార్టీ మారాలనే నిర్ణయాన్ని రాష్ట్ర ప్రజలు స్వాగతించారు.మంచి నిర్ణయం తీసుకున్నారు అని అభినందిస్తున్నారు.బలమైన నాయకుడు పోచారం పార్టీలోకి రావడం పట్ల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.కేసీఆర్ పోచారం గారికి లక్ష్మీ పుత్రుడు అని పేరు పెట్టాడు. లక్ష్మీ అనేది లేదు పుత్ర స్థానమే ఇచ్చారు. లక్ష్మీ మొత్తం వాళ్ళ కుటుంబం దగ్గరే ఉన్నది. పోచారంకి డబ్బు సంపాదన మీద ఆలోచన, వ్యామోహంలేదు. బాన్సువాడ నియోజకవర్గ అభివృద్ధే పోచారం సంకల్పం, ఆశయం. అందుకే కాంగ్రెస్ పార్టీలో చేరారు. మొదటినుంచి మా కార్యకర్తలను ఎలా గుండెల్లో పెట్టుకుని చూసుకున్నామో అదేవిధంగా ఇప్పటి నుండి పాత కొత్త లేకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలను అందరిని గుండెల్లో పెట్టుకుని చూసుకుంటామని హామీ ఇస్తున్నా.రాజకీయంగా కేసులు పెట్టిస్తాడు అని కొంతమంది నాపై అధిష్టానానికి పిర్యాదు చేసారు. నాకు తెలవకుండా స్థానిక నాయకులు ఏవైనా అలాంటి చర్యలకు పాల్పడి ఉండవచ్చు. కానీ నేను ఏనాడు రాజకీయ కక్ష్యలకు పాల్పడలేదు. అనవసరంగా నాపై నిందలు మోపుతున్నారు.బాన్సువాడ నియోజకవర్గంలో పదిహేను సంవత్సరాలుగా కాంగ్రెసు పార్టీ జెండా మోస్తున్న కాసుల బాలరాజు కి కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇస్తే ఈ మధ్య కండువా కప్పుకున్న బయటి నియోజకవర్గం నాయకుడు అడ్డం పడడానికి ప్రయత్నించాడు.మొన్నటి వరకు మా వెనుక ఉన్న దొంగలే ఇప్పుడు రాష్ట్ర మంత్రుల వద్దకు వెళ్ళి బాలరాజుకు పదవి రాకుండా చేయాలని ప్రయత్నాలు చేశారు. పక్క నియోజకవర్గం నుండి ఇక్కడకు వచ్చిన నాయకుడు ఆరు నెలలోనే బాన్సువాడ నియోజకవర్గాన్ని సర్వనాశనం చేశాడు. బాన్సువాడ నియోజకవర్గాన్ని కాపాడే లక్ష్యాన్ని మనమందరం తీసుకోవాలి. అందరం సర్దుకుని ముందుకు పోదాం. మనందరం సంకల్పం ఒక్కటే బాన్సువాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలి. స్థానిక సంస్థల ఎన్నికలలో వందశాతం విజయం సాదించాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు కత్తెర గంగాధర్, బాన్సువాడ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ జంగం గంగాధర్ తో పాటు నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు, అభిమానులు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు ,తదితరు లు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి విరాళం

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్



బిక్కనూర్ మండల కేంద్రంలోని శ్రీ సిద్ధ రామేశ్వర ఆలయానికి, శ్రీ సంతోష్ మాత అమ్మవారికి ఆలయానికి సోమవారం బిక్కనూర్ రైతు బంధు మండల కన్వీనర్ బోండ్ల రామచంద్రం విరాళాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన మనవడు సుహాన్ రాజ్ పుట్టినరోజు సందర్భంగా శ్రీ సిద్ధ రామేశ్వర ఆలయానికి 11,5 16 రూపాయలు అలాగే శ్రీ సంతోషిమాత అమ్మవారి ఆలయానికి 5,016-రూపాయలు అందజేయడం జరిగిందన్నారు. ప్రతి సంవత్సరం తమ ఇంట్లో ఎవరు పుట్టినరోజు జరిగిన ఇలానే ఆలయాలకు విరాళాలు ఇస్తామని అన్నారు. అనాధ శరణాలకు, ప్రభుత్వ పాఠశాలకు తమకు తోచిన సహాయం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తన కుమారుడు బోండ్ల సునీల్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్



బిక్కనూరు మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామానికి చెందిన మెట్టు ప్రవీణ్ ఇటీవల మృతి చెందడం జరిగింది . వారి కుటుంబానికి ట్రాక్టర్ యూనియన్ తరపున మెట్టు ప్రవీణ్ కుటుంబ సభ్యులకు 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పిల్లి యాదగిరి, మెట్టు స్వామి, కాషాగోని స్వామి గౌడ్, నీల లింగం, లింగాల శంకర్, గ్యాంగ్ లక్ష్మణ్, లింగంపేట లక్ష్మి నరసింహ గౌడ్, నాయిని బాల్ రాజ్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

### వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్:





గంజాయి డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉన్నప్పుడే అనుకున్న లక్ష్యాలను ఛేదించవచ్చని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఘా అన్నారు. వరంగల్ జిల్లా ఖిలా వరంగల్ మండలం బొల్లికుంట వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాలలో వరంగల్ పోలీసుల ఆద్వర్యంలో విద్యార్థులతో గంజాయి, మత్తుపదార్ధాల నియంత్రణపై అవగాహన సదస్సు నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా ముఖ్యఅతిథిలుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వయస్సు ప్రభావమో, అట్రాక్షన్ వల్లనో కాని డ్రగ్స్ కు అలవాటు పడితే జీవితాలు నాశనము అవుతాయని విద్యార్థులను హెచ్చరించారు. గంజాయి డ్రగ్స్ వంటి వాటి జోలికి వెళ్లొద్దని.. అలాంటి వారు ఎవరైనా కనబడితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సిపి విద్యార్థులను కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంటాయని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. గంజాయి డ్రగ్స్ తీసుకోవడం వల్ల జరిగే నష్టాల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్, మామునూరు ఏసిపి తిరుపతి, పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయ బృందం, విద్యార్దులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా సమావేశం

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి




సోమవారం ఉదయం హన్మకొండ కలెక్టరేట్లో ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజా ప్రతినిధులు, జిల్లా కలెక్టర్లు, రైతులు, వ్యవసాయ, సహకార శాఖ, సంబధిత వారితో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి,కొండ సురేఖ, దనసరి అనసూయ సీతక్క, ఎంపీలు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలులతో కలిసి నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ చీఫ్ విప్ రామచంద్రనాయక్, పార్లమెంటు సభ్యుడు పోరిక బలరాంనాయక్, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, సంబంధిత జిల్లా అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లాకు చెందిన రైతులు రైతు భరోసా పథకం గురించి మాట్లాడారు. కురవి మండలం, గ్రామంకు చెందిన రైతు మేక వెంకట్ రెడ్డి,మాట్లాడుతూ, రైతు భరోసా పథకంలో భాగంగా ఉద్యానవన పంటలకు ప్రోత్సాహం కల్పించాలన్నారు. డోర్నకల్ కు చెందిన రైతు రాంరెడ్డి నాగేశ్వరరావు, రైతు భరోసా పథకం బాగుంటుందని ఈ కార్యక్రమంలో బోగస్ పట్టే దార్ పాస్బుక్కులను ఎరివేసి నూతనంగా పారదర్శకంగా పట్టేదార్ పాస్బుక్కులు ఇవ్వాలన్నారు. కౌలు రైతులకు కూడా రైతు భరోసా పథకం వర్తింపజేయాలని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. కంబాలపల్లి గ్రామంకు చెందిన రైతు వెంకట్ రెడ్డి, మాట్లాడుతూ రైతు భరోసా పథకంలో వ్యవసాయ కుటుంబం అందరికీ వర్తింపజేయాలని తన అభిప్రాయాన్ని తెలిపారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన రైతు భరోసా కార్యక్రమంలో వివిధ మండలాలకు చెందిన రైతుల యొక్క అభిప్రాయాన్ని విన్న మంత్రివర్గ, ఉప సంఘం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా రైతు భరోసా కార్యక్రమాలు నిర్వహించి రైతులందరి అభిప్రాయం సేకరించి చట్టసభల్లో, శాసనసభ సభ్యుల అభిప్రాయాలను తీసుకొని రైతు భరోసాను అమలు చేస్తామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు,

## డిప్యూటీ తాహశీల్దార్ పై చర్యలు తీసుకోవాలని

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్



తాడ్వాయి మండలంలోని ఎమ్మార్వో కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా. పనిచేస్తున్న దళిత ఉద్యోగి తెడ్డు ప్రశాంత్ ఆత్మహత్యకు కారణమైన డిప్యూటీ తాహ శీ ల్దార్ వెంకటేష్ పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలో స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట దళిత సంఘాల నాయకులు ఆందోళన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాటికొండ బాబు, రమేష్, లక్ష్మణ్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 12 ఫిర్యాదులు ఎమ్మార్వో శివప్రసాద్

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్



బిక్కనూరు మండల కేంద్రంలోని స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 12 ఫిర్యాదులు వచ్చినట్లు ఎమ్మార్వో శివప్రసాద్ చెప్పారు. ముఖ్యంగా ప్రజా పాలనలో విద్యుత్ జీరో బిల్లులకు సంబంధించిన దరఖాస్తులతో పాటు, ఫార్మా కంపెనీ వారు కాల్వను కబ్జా చేశారని ఫిర్యాదు వచ్చినట్లు ఆయన వివరించారు. రాధా, ఐకెపి ఎపిఎం శ్రీనివాస్, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, మండల వ్యవసాయ అధికారిని వివిధ శాఖఅధికారులు పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948289066





## తానాకాలన్‌లో దేవతామూర్తులకు జలాభిషేకాలు..

టైమ్స్ ఆఫ్ వార్త -ఎడపల్లి





వర్షాభావ పరిస్థితులు అధిగమించి వర్షాలు సంవృద్ధిగా కురిసి, పాడి పంటలతో రైతులు, గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని కోరుతూ ఎడపల్లి మండలం తానాకాలన్ గ్రామంలోని దేవతామూర్తులకు సోమవారం గోదావరి జలాలతో జలాభిషేకం నిర్వహించారు. కందకుర్తి త్రివేణి సంగమం, బాసరలోని గోదావరి నుండి జలాలు తీసుకువచ్చి డప్పు వాయిద్యాల మధ్య గ్రామంలో ఉన్న దేవతామూర్తులకు జలాభిషేకం నిర్వహించారు.ఈ సంధర్బంగా గ్రామపెద్దలు మాట్లాడుతూ... వర్షాకాలం ప్రారంభమై నెల 15రోజులు కావస్తున్నా సరైన వర్షాలు కురవకపోవడంతో పంటలు వేసుకోవడానికి సాగునీరు లేక రైతులు ఇబ్బంది పడుతున్నారని, వేసిన పంటలు సైతం సాగు నీళ్లు లేక ఎండిపోయే పరిస్థితులు ఉన్నాయని,వరుణుడు కరుణించి వర్షాలు సంవృద్ధిగా కురిసి పాడి పంటలతో పాటు ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని కోరుతూ గ్రామస్థుల ఆధ్వర్యంలో గోదావరి జలాలతో గ్రామంలో ఉన్న హనుమాన్ ఆలయం, దత్తాత్రేయ మందిరం,శివాలయం,మహాలక్ష్మి, ఆలయాలలో దేవతలకు అభిషేకం నిర్వహించడం జరిగిందని అన్నారు.అలాగే ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు,గ్రామపెద్దలు,మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## "అమ్మ మాట-అంగన్వాడీ బాట"

టైమ్స్ ఆఫ్ వార్త, నాగారం



నాగారం మండలంలోని వర్ధమానుకోట, లక్ష్మాపురం పస్తాల,అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారుల నమోదు సంఖ్యను పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న "అమ్మ మాట-అంగన్వాడీ బాట" స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా సోమవారం గ్రామంలో అంగన్వాడీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ మేరకు పూర్వ ప్రాథమిక విద్యను బలోపేతం చేయడానికి రెండున్నర నుంచి 5 ఏళ్ల వయసు లోపు పిల్లలను అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. చిన్నారులను అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించి వారి ఆరోగ్యం,విద్య పై దృష్టి సారించాలని,గ్రామీణ స్థాయి విద్యను బలోపేతం చేసేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం పి.వెంకన్న, పంచాయతి కార్యదర్శి జలగం అంబేద్కర్,అంగన్వాడీ టీచర్ దాసరి లక్ష్మి, గుండ రూప , బింగి మంజుల, కవిత,ఆయా సుశీల నాగమ్మ హేమలత లింగమ్మ,తల్లిదండ్రులు గండెల నాగరాజు, మౌనిక,విద్యార్థులు పాల్గొన్నారు.

## బచ్చు రాజా ఆధ్వర్యంలో ఘనంగా బండి రమేష్ జన్మదిన వేడుకలు..

### అనంతరం పేదలకు ఆహార ప్యాకెట్లను పంపిణి

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్ పల్లి, కేపిహెచ్‌బి 3వ ఫేజ్ రమ్య గ్రౌండ్స్ వద్ద కూకట్ పల్లి నియోజకవర్గం ఇంచార్జి బండి రమేష్ జన్మదిన వేడుకలు గ్రేటర్ హైదరాబాద్ కాపు సంఘం అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బచ్చు రాజా ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బండి రమేష్, శేరి సతీష్ రెడ్డి కాంగ్రెస్ నాయకులతో పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం బచ్చు రాజా బండి రమేష్ ను శాలువాతో సత్కరించి కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆహార ప్యాకెట్లను పంపిణి చేశారు. బచ్చు రాజా మాట్లాడుతూ జననేత బండి రమేష్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, పదవులను అధిరోహించాలని ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటూ, కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన పథకాలను అందరికి అందేవిదంగా కృషి చెయ్యాలని ఆశిస్తున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమం లో బిల్డర్ సురేష్, మైకల్, అరవింద్, ప్రసాద్, రాజు గౌడ్, మహేష్ గౌడ్, సునీల్, బచ్చు చందు, నాగరాజు, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.



యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించ బడుతున్న పీర్ల పండుగ సందర్భంగా సమద్ చౌరస్తా లో కలిగి ఉన్న పాష ఆశుర్ ఖానా లో నిలబెట్టిన ఖాసిం దూలే పిరానే పీర్ కు భక్తిశ్రద్ధలతో కాంగ్రెస్ పార్టీ నాయకులు తంగళ్ళపల్లి రవికుమార్ పూలసేరా దట్టిని సమర్పించారు. ఆయనతోపాటు మున్సిపల్ కౌన్సిలర్ మొహమ్మద్ సలావుద్దీన్, నాయకులు జలీల్ తో పాటు ఆశూర్ ఖానా ముతవల్లి ముస్లిం నాయకులు తదితరులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

# వర్ధన్నపేటలో ముదిరాజ్‌ల భారీ ర్యాలీ

- ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి
- ముదిరాజ్ ల బతుకులు మారాలని (ప్రభుత్వానికి) ఎమ్మార్వోకు వినతి పత్రం
- ముదిరాజ్ ల హక్కులను ప్రభుత్వం అమలు చేయాలి
- ముదిరాజ్ రిజర్వేషన్ లను బీసీడీ నుండి బీసీఏ లోకి మార్చాలి
- ముదిరాజ్ మహాసభ నాయకులు పల్లెబోయిన అశోక్, సొప్పరి సోమయ్య, పొన్న మొగిలి







టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:

ముదిరాజ్ రిజర్వేషన్ లను బీసీడీ నుండి బీసీఏ లోకి మార్చి, ముదిరాజ్‌ల హక్కులను తెలంగాణ ప్రభుత్వం అమలు చేయాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండల కేంద్రంలో ముదిరాజ్ లకు అభయహస్తంలో ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని, రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ అధికారుల ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతి పత్రాలను సమర్పించే కార్యక్రమంలో భాగంగా వర్ధన్నపేట పట్టణంలోని ఫిరంగిగడ్డ ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు బైక్ ర్యాలీని మత్స్యశాఖ జిల్లా (జిల్లా ప్రమోటర్ చీఫ్) అధ్యక్షులు సొప్పరి సోమయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్, తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఎన్ఆర్ఐ కన్వీనర్ శానబోయిన రాజ్ కుమార్, తెలంగాణ ముదిరాజ్ మహాసభ వరంగల్ జిల్లా అధ్యక్షులు పొన్న మొగిలి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. అనంతరం అంబేద్కర్ సెంటర్ నుండి మండలంలోని వివిధ గ్రామాల నుండి భారీ సంఖ్యలో వచ్చిన ముదిరాజ్ కుల సభ్యులు భారీ ర్యాలీగా పాదయాత్ర చేస్తూ, జై ముదిరాజ్, జై జై ముదిరాజ్, ముదిరాజుల ఐక్యత వర్ధిల్లాలి, ముదిరాజ్ ల హక్కులను సాదించుకుందాము అంటూ నినాదాలతో భారీ సంఖ్యలో తాసిల్దార్ కార్యాలయానికి చేరుకుని, ఎమ్మార్వో విజయసాగర్ కి ముదిరాజ్ హక్కుల వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...... తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ముదిరాజులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని బిసిడి నుండి బీసీఏలోకి ముదిరాజులకు రిజర్వేషన్ కల్పించాలని, ప్రభుత్వం పంపిణీ చేసే చేప పిల్లల విధానాన్ని రద్దుచేసి, బదులుగా నగదు బదిలీని అందించాలని, ముదిరాజుల సంక్షేమం కోసం ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ప్రభుత్వం రూ.1000 కోట్ల రూపాయలను మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అధిక జనాభా కలిగిన ముదిరాజ్ ల ఓట్లతో గతంలో ప్రభుత్వాలన్ని అదికారంలోకొచ్చి, మా ప్రయోజనాలను గాలికొదిలేసి, ముదిరాజుల బతుకులను అంధకారంలోకి నెట్టివేశాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ (రేవంత్ రెడ్డి) ప్రభుత్వం ఇచ్చిన హామీలను విశ్వసించి, మీరు అధికారంలోకి రావడానికి కారణం అయ్యామని, అందుకు మీరు మాట నిలబెట్టుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. స్పందించిన స్థానిక ఎమ్మార్వో విజయసాగర్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సభ్యులు నారెల్లి సుధాకర్, కుమారస్వామి, భూమ రమేష్, కుమారస్వామి, ప్రభాకర్, బచ్చల స్వామి, పిట్టల భాస్కర్, పిట్టల రాజు, పిట్టల కుమారస్వామి, మట్టపల్లి సుభాష్, సంగినేని భీమరాజు సుంకరి భిక్షపతి, సుధాకర్, రాజు, రమేష్, వివిధ గ్రామాల నుండి వచ్చిన ముదిరాజ్ కుల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ మాట అంగన్వాడీ బడి బాట ప్రారంభం

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్:





గ్రేటర్ వరంగల్ పట్టణంలోని 32వ డివిజన్ కమ్యూనిటీ హాల్లో ఐసిడిఎస్ వరంగల్ ప్రాజెక్టు ఉర్సు సెక్టార్ సూపర్వైజర్ బత్తిని రమాదేవి అధ్యక్షతన జూలై 15 సోమవారం నుంచి 20వ తారీకు వరకు జరుగుతున్న అమ్మ మాట అంగన్వాడి బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కార్పొరేటర్ పల్లం పద్మ హాజరై, మాట్లాడుతూ..... అంగన్వాడి కేంద్రాలలో మూడు నుండి ఆరు సంవత్సరాల పిల్లలకు ఆటపాటల విద్య, ఆరోగ్యంగా ఉండుటకు పౌష్టికాహారము ఇవ్వడం, అంగన్వాడీ టీచర్లు పిల్లలకు మంచి అలవాట్లు నేర్పించడం జరుగుతుంది. కాబట్టి ప్రతి ఒక్క తల్లిదండ్రులు అంగన్వాడీ సెంటర్లను ఉపయోగించుకోవాలని సూచించారు. అనంతరం పిల్లలతో కలిసి, కార్పొరేటర్ పద్మ, అంగన్వాడీ టీచర్లు, కార్యకర్తలు ర్యాలీ, వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమానికి అంగన్వాడి టీచర్లు శ్రీలత, విజయలక్ష్మి, స్వరూప, సరిత, సవిత, కళ్యాణి, సునీత, ఆర్.పి. కృష్ణవేణి, ఓ.బి.పద్మ, ఏఎల్ఎంసి కమిటీ సభ్యులు, తల్లులు, పిల్లలు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## బల్కంపేట ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు

### ఆలయం లో ప్రత్యేక పూజలు చేసిన కృష్ణా రావు..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



బల్కంపేట ఎల్లమ్మ తల్లి దేవాలయం లో ఎల్లమ్మ తల్లి ని దర్శించుకున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు, అమ్మవారి టెంపుల్ లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కే నవీన్ కుమార్, ప్రత్యేక పూజలు నిర్వహించారు...

## సచివాలయ ముట్టడి ఉద్రిక్తం..

(మొదటి పేజీ తరువాయి)..

కొనసాగింది. లైబ్రరీ గేటు దాటి వచ్చిన దాదాపు 20 మందిని పోలీసులు అరెస్టు చేశారు. డీఎస్సీ వాయిదా వేయాలని నిరుద్యోగులు దిల్‌సుఖ్‌నగర్‌లోని కమల ఆస్పత్రి ముందు సోమవారం రాత్రి ధర్నా చేశారు.

## రకుల్ సోదరుడి అరెస్ట్

(మొదటి పేజీ తరువాయి)..



గ్రాముకు రూ.500 కమీషన్ తీసుకుని లోకల్ డీలర్లకు డ్రగ్స్ విక్రయించేందుకు సహకరించేవాడు. ఇప్పటి వరకు డ్రగ్స్ కమీషన్ నిందితుడికి రూ.13.24లక్షలు వచ్చాయి. గౌతం, వరుణ్ కుమార్ స్నేహితులు ఇద్దరు కలిసి నైజీరియన్ల వద్ద కొకైన్‌ను గ్రాముకు రూ.8,000 కొనుగోలు చేసి రూ.12,000లకు విక్రయిస్తున్నారు. ఇలా అందరు కలిసి ముఠాగా ఏర్పడి అవసరం ఉన్న వారికి డ్రగ్స్ విక్రయిస్తున్నారు. ఇన్‌స్పెక్టర్లు రమేష్ రెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు పట్టుకున్నారు.

### డ్రగ్స్ తీసుకున్నది వీరే

అంతర్జాతీయ డ్రగ్స్ ముఠా నుంచి డ్రగ్స్ కొనుగోలు చేసిన 13మందిని పోలీసులు గుర్తించారు, ఇందులో వ్యాపారవేత్తలు, సినీ ప్రముఖులు ఉన్నారు. ఇందులో సినీ హీరోయిన్ రకుల్‌ప్రీత్‌సింగ్ సోదరుడు అమన్ ప్రీత్‌సింగ్ ,కిషన్ రాఠి, అనికేత్, యశ్వంత్, రోహిత్, శ్రీచరణ్, ప్రసాద్, హేమంత్, నిఖిల్, మధు, రఘు, కృష్ణం రాజు, వెంకట్‌ను పోలీసులు గుర్తించారు. డ్రగ్స్ తీసుకున్న వారిలో 13మందిలో ఆరుగురిని పోలీసులు అరెస్టు చేశారు. డ్రగ్స్ తీసుకున్న వారిలో సినీ హీరోయిన్ రకుల్‌ప్రీత్‌సింగ్ సోదరుడు అమన్ ప్రీత్‌సింగ్ ఉన్నాడు. వీరిని అదుపులోకి తీసుకున్న పోలీసులు అక్కడే మూత్రపరీక్ష నిర్వహించగా అనికేత్, ప్రసాద్, అమన్ ప్రీత్‌సింగ్, మధు, నిఖిల్‌కు పాజిటివ్ వచ్చింది. పాజిటివ్ వచ్చిన వారిని వెంటనే పోలీసులు అరెస్టు చేశారు. డ్రగ్స్ ముఠాకు చెందిన ప్రధాన సూత్రధారి ఏబుక సుజి పరారీలో ఉన్నాడని డిసిపి శ్రీనివాస్ వెల్లడించారు. ఏబుక సుజిపై రూ. 2 లక్షల రివార్డు ఉందని తెలిపారు. డ్రగ్స్ తీసుకుంటున్న అయిదుగురు నుంచి శాంపిల్స్ తీసుకోగా, ఐదుగురికి కొకైన్ పాజిటివ్ వచ్చిందని పేర్కొన్నారు. సినీ హీరో అమన్ ప్రీత్ సింగ్‌ను పరీక్షిస్తే డ్రగ్స్ పాజిటివ్ వచ్చిందని తెలిపారు. అమన్ ప్రీత్ సింగ్‌ను ఇప్పటి వరకు డ్రగ్స్ వినియోగదారుడిగా పరిగణిస్తున్నామని. పెడ్లర్‌గా ఇంకా ఎస్టాబ్లిష్ కాలేదని, ఎన్‌డిపిఎస్ యాక్ట్ ప్రకారం డ్రగ్స్ వినియోగదారుడైనా నిందితుడేనని స్పష్టం చేశారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948289066